# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 49 | బుధవారం 19-02-2025 | పేజీలు : 12 | వెల-6




## రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా రంగం నిలవాలి

టెక్నాలజీ వాడకంతో అక్వారంగంలో అదుతే ఫలితాలు సాధించవచ్చని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వారంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని సీఎం అన్నారు. టెక్నాలజీ వాడకం, నూతన పద్దతులతో ఈ రంగంలో నిలకడగా 30 గ్రోత్‌రేట్ సాధ్యమేనన్నారు. ఆక్వాలో ప్రక ృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా మన ఉత్పత్తులకు డిమాండ్ ఏర్పడుతుందని సీఎం వివరించారు. ప్రక ృతి సేద్యం ద్వారా వ్యవసాయంలో మంచి ఫలితాలు వస్తున్నాయని....ఆక్వాలో కూడా ఆ తరహా విధానాలు అమలు చేయాలన్నారు. ఆక్వా ఫీడ్ విషయంలో తగు మార్పులు చేయాలని సిఎం అన్నారు. మన ఉత్పత్తులకు వ్యాల్యూ యాడ్ చెయ్యడం ద్వారా రైతులు ఎక్కువ ఆదాయం పొందవచ్చని సీఎం చెప్పారు. ప్రస్తుతం 4 లక్షల ఎకరాల్లో ఆక్వాను సాగు చేస్తున్నారని...

అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 పల్లె వెలుగు

టెక్నాలజీ వాడకంతో అదుతే ఫలితాలు...30 శాతం గ్రోత్ రేట్ సాధ్యమే

ప్రకృతి సేద్యంతో ప్రపంచ వ్యాప్తంగా ఆక్వా ఉత్పత్తులకు డిమాండ్

సీడ్, ఫీడ్‌లో జాగ్రత్తలు తీసుకోవాలి...

యాంటీ బయాటిక్స్‌ను పూర్తిగా నియంత్రించాలి

10 లక్షల ఎకరాల్లో ఆక్వాసాగు లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహం

కాలుష్యం లేని ఆక్వాదిశగా ఉత్పత్తి దారులు, వ్యాపారులు పనిచేయాలి

జిఎఫ్ఎస్‌టి నిర్వహించిన ఆక్వా టెక్ 2.0 కాన్‌క్లేవ్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబుబ నాయుడు

-మిగతా 2లో

## సృజనాత్మకతతో కూడిన విద్యనందించడమే ఏపి ప్రభుత్వ లక్ష్యం

విద్యానైపుణ్యాల పెంపుదలకు సింఘానియా ట్రస్ట్ తో ఒప్పందం

మంత్రి నారా లోకేష్ సమక్షంలో సింఘానియా గ్రూప్ ఎంఓయు

2లో



## అది మహాకుంభ్ కాదు మృత్యుకుంభ్

### మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా

కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందన్నమమతా బెనర్జీ

కానీ సామాన్యులు కుంభమేళాకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన

యూపీ సర్కారు వీఐపీలకు మాత్రమే ఏర్పాట్లు చేసిందని ఆగ్రహం

వివరాలు 2లో

ప్రయాగరాజ్ చీఫ్ బ్యూరో పల్లె వెలుగు



### జగన్ అనే వ్యక్తి మా జిల్లాలో పుట్టడమే దరిద్రం: ఆదినారాయణరెడ్డి

వంశీని జగన్ పరామర్శించడంపై ఆదినారాయణరెడ్డి మండిపాటు

జగన్ మళ్లీ జైలుకు వెళతారని వ్యాఖ్య

జైలు గోడలు చూసేందుకు పరామర్శల పేరుతో జైలుకు వెళుతున్నారని ఎద్దేవా



2లో

### ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై రాహుల్ గాంధీ విమర్శలు

సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా నియామకం సరికాదన్న రాహుల్ గాంధీ

అర్ధరాత్రి సమయంలో నిర?యం తీసుకున్నారని విమర్శ

సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారన్న రాహుల్ గాంధీ

2లో



### ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

ఎల్లుండి సాయంత్రం ఢిల్లీ కొత్త సీఎం ప్రమాణ స్వీకారం

సినీ, పారిశ్రామిక ప్రముఖులు, ఇతర దేశాల దౌత్యవేత్తలకు ఆహ్వానం

హాజరు కానున్న బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి

2లో

### సీఎం చంద్రబాబు కృషి వల్లే అది సాధ్యమైంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

చంద్రబాబు కృషితోనే కేంద్ర బడ్జెట్ లో రాష్టానికి కేటాయింపులు పెరిగాయని వ్యాఖ్య

గత సర్కార్ చేసిన తప్పులు ఇప్పుడు నిధుల సమీకరణకు అడ్డంకిగా మారాయన్న మంత్రి

ఏపీలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తోందన్న రామ్మోహన్ నాయుడు

2లో



### తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు.. వైసీపీ అధినేత జగన్

కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్టన్న జగన్

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి వ్యవహారంపై సత్యవర్ధన్ ఫిర్యాదు

వంశీ తప్పులేదని న్యాయమూర్తి ముందు సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చాడన్న జగన్

2లో



### పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

నిబంధనలు ఉల్లంగించి ఉపాధి ద్వారా వేసిన సీసీ రోడ్ల నిధులు డ్రా చేసిన వైనం

ఇప్పటికే చినకొత్తపల్లి సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**అద్దంకి,** నిబంధనలు ఉల్లంఘించి సీసీ రోడ్లకు సంబంధించిన ఉపాధి హామీ నిధులు డ్రా చేసిన పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరెడ్డిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు. అద్దంకి మండలంలోని చినకొత్తపల్లి పంచాయతీ పరిధిలో 2018-19 ఆర్థిక సంవత్సరంలో రూ.50లక్షలతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణం చేశారు. ఈ పనులకు సంబంధించి టీడీపీ నేత మానం మురళీమోహన్‌దాస 30శాతం మెటీరియల్ కాంపొనెంట్ కింద రూ.15,74,283 విలువైన సామగ్రిని సరఫరా చేశారు.

### త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు



### యూపీలోని ప్రయాగరాజ్ లో మహా కుంభమేళా

### భార్య అన్నా లెజినోవా, కుమారుడు అకిరా నందన్ లతో కలిసి వచ్చిన పవన్

## కుంభమేళాలో పుణ్యస్నానం ఆచరించిన పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తన కుటుంబ సభ్యులతో కలిసి మహా కుంభమేళాలో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ వద్ద త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. పవన్ భార్య అన్నా లెజినోవా, కుమారుడు అకిరానందన్ తదితరులు పవిత్ర స్నానాలు చేశారు. ఈ పర్యటనలో పవన్ వెంట సినీ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఉన్నారు. ఆయనకు త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. ఇవాళ కుంభమేళాలో త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన సందరరేగా ఆయన చొక్కా పూర్తిగా తీసేసి, కేవలం ధోతీపై నీళ్లలో మునిగారు. దీనికి సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి.





ప్రయాగరాజ్ చీఫ్ బ్యూరో పల్లె వెలుగు

# రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా రంగం నిలవాలి



2029-30నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలని సీఎం ఆకాంక్షించారు. అయితే కాలుష్య రహితంగా ఆక్వా ప్రయాణం సాగాలన్నారు. ఆక్వాలో ప్రధాన సమస్యగా ఉన్న కాలుష్యానికి పరిష్కార మార్గాలు ఉన్నాయని..వాటిని రైతులు, ఉత్పత్తి దారులు పాటించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ సాగు వివరాలను రిజిస్టర్ చేసుకోవాలని....అలా కాకుండా ఇష్టానుసారంగా చేస్తానంటే మాత్రం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఆక్వాకు ప్రాధాన్యం అనేది తమ అభిమతమన్న సీఎం...నిబంధనల అమలకు కూడా అంతే ప్రాధాన్యం ఇస్తామని...పొల్యూషన్ విషయంలో కఠినంగా ఉంటామని స్పష్టం చేశారు. మూడు రోజుల పాటు విజయవాడలోని హొటల్‌లో జరిగిన ఆక్వా టెక్ 2.0 కాన్ క్లేవ్ చివరి రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. జిఎఫ్ఎస్‌టి ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో ఆక్వారంగంలో వస్తున్న మార్పులు, అవకాశాలు, సమస్యలు, పరిష్కారాలు, పాలసీలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చించారు. రైతులు, ప్రాసెసింగ్ ఫ్యాక్టరీల యజమానులు, ట్రేడర్లుతో పాటు నిపుణులు ఈ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్నారు. రాష్ట్రానికి ఆక్వాను ప్రధాన ఆదాయ వనరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలు, అధిగమించాల్సిన అవరోధాలపై ఈ సదస్సుల్లో చర్చించారు. రైతులను చైతన్య పరిచేలా...టెక్నాలజీ వాడకం పెంచేలా మూడు రోజుల పాటు పలు అంశాలపై ఇక్కడ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

**ఆక్వాసాగుకు రాష్ట్రం అనుకూలం** 'ఆక్వా రంగంపై నాకు ప్రత్యేక మైన శ్రద్ధ ఉంది....మన రాష్ట్రం ఆక్వా సాగుకు అత్యంత అనుకూలం. 2014-19 మధ్య కాలంలో నాడు ఆక్వా రాష్ట్రానికి ప్రధాన ఆదాయ వనరుగా నిలిచింది. రాష్ట్ర జీవీఏ(స్థూల విలువ జోడింపు)లో 8.8 శాతం ఆక్వా వాటాగా ఉంది. వియత్నాం వంటి దేశాల్లో మన కంటే తక్కువ ప్రొడక్షన్ ఉన్నా...వాల్యుయేషన్ లో వాళ్లు ముందు ఉన్నారు. వియత్నాం ఆక్వా ఉత్పత్తుల్లో 3.9 మిలియన్ టన్నుల ఎగుమతులతో 13 బిలియన్ డాటర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ మెట్రిక్ టన్నులు ఎగుమతి చేస్తూ 3 బిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఇలాంటి సదస్సులు ఉపయోగపడతాయి. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. దీనికి పరిష్కారం వేస్ట్ టు వెల్త్. దీని ద్వారా సమస్యలు పరిష్కారం చూపవచ్చు' అని సీఎం అన్నారు

**ప్రభుత్వం నుంచి అన్నిరకాల ప్రోత్సాహం** '1995లో నాడు ఐటీ అన్నాను..నేడు ఏఐ అంటున్నాను. మనం టెక్నాలజీని స్వాగతించాలి. ఖర్చులు తగ్గించుకునేందుకు, నాణ్యత పెంచేందుకు ఏఐను ఆక్వారంగంలోనూ విరివిగా వాడాలి. రొయ్యల రైతులు రకరకాల వైరస్‌ల కారణంగా నష్టపోతుంటాయి. వీటి సమాచారాన్ని ఏఐ ద్వారా విశ్లేషించి ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందనేది కూడా తెలుసుకోవచ్చు. తద్వారా సరైన మందులతో ముందుగానే తగు చర్యలు తీసుకోవచ్చు. ఏఐ అనేది నేను చెపుతుంటే కొందరు అర్థం చేసుకోవడం లేదు. కానీ తప్పదు ఏఐ టూల్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలి. టెక్నాలజీ, అవకాశాలను అందిపుచ్చుకుంటేనే సత్వర ఫలితాలు వస్తాయి. డాటా ఆధారంగా రాబోయే రోగాన్ని ముందే కనిపెట్టి చెప్పవచ్చు. మరోవైపు పంటల ఉత్పత్తితో పాటు...ప్రాసెసింగ్ ఉంటేనే అగ్రో బేస్డ్ ఇండస్ట్రీకి భవిష్యత్ ఉంటుంది. ఆ దిశగా జరిగే ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా పోత్సాహం అందిస్తుంది" అని సిఎం అన్నారు.

**సాగులో మార్పుతోనే అధిక ఆదాయం** "ప్రజల ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఆక్వా, హార్టికల్చర్, పామాయిల్, కోకో పంటల సాగుతో మంచి ఫలితాలు వస్తున్నాయి. దీన్ని రైతాంగం అర్థం చేసుకుని సాగులో మార్పులు చేయాలి. అలాగే డైరీ మీద కూడా ఎక్కువ మంది ఆధారపడుతున్నారు. సామాన్య ప్రజల ఎకనమిక్ యాక్టివిటీకి పశుసంపద ఉపయోగపడుతుంది. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. ఏ ఆహారం ఎక్కడ ఉత్పత్తి అయ్యింది....దాని వివరాలు కూడా తెలుసుకునే పరిస్థితి వస్తుంది. తద్వారా ఆయా పంటలకు, ప్రక ృతి సేద్యం ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి దానికి అనుగుణంగా ఇప్పటినుంచే పనిచేస్తే ఫలితాలు వస్తాయి" అని ముఖ్యమంత్రి అన్నారు.

# సృజనాత్మకతతో కూడిన విద్యనందించడమే ఎపి ప్రభుత్వ లక్ష్యం

జాతీయ విద్యావిధానం లక్ష్యసాధనలో భాగంగా రాష్ట్రంలో విద్యానైపుణ్యాల అభివ ృద్ధి చేసేందుకు శ్రీమతి సులోచనాదేవి సింఘానియా స్కూల్ ట్రస్ట్ తో ఎపి ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ మేరకు ఉండవల్లి నివాసంలో ఎపి ప్రభుత్వంతో ఈ మేరకు సింఘానియా గ్రూప్ (రేమండ్స్), ఎపి ప్రభుత్వ ప్రతినిధుల నడుమ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా తొలుత ట్రస్ట్ ఆధ్వర్యాన తిరుపతి జిల్లాలోని 14 పాఠశాలల్లో ఉపాధ్యాయుల పనితీరు, నాణ్యత, ఉపాధ్యాయ శిక్షణ, స్పోకెన్ ఇంగ్లీషు శిక్షణ, జాతీయ విద్యావిధానంతో సమాంతరంగా, సాంకేతికత అనుసంధానం వంటి అంశాల్లో విద్యా నైపుణ్యాన్ని తీసుకురావడం ద్వారా పాఠశాలల నిర్వహణలో మార్పులు తేవాలని నిర?యించారు. ఐదేళ్ల వ్యవధిలో అమలుచేసే ఈ కార్యక్రమం ద్వారా 1 లక్ష మంది విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుంది. ఆ తర్వాత అమరావతి, విశాఖపట్నం, కాకినాడకు కూడా ట్రస్ట్ సేవలను విస్తరిస్తారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... రాబోయే ఎపిలో విద్యారంగాన్ని దేశంలోనే నెం.1గా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు అమలుచేస్తున్న మూస పద్ధతులకు స్వస్తిచెప్పి స ృజనాత్మకత పెంపొందించేలా కెజి టు పిజి విద్య కరిక్యులమ్ లో సమూల మార్పులు తెస్తున్నామని చెప్పారు. కళాశాల నుంచి బయటకు వచ్చే విద్యార్థికి వెనువెంటనే ఉద్యోగం లభించేలా నైపుణ్యాలను అభివ ృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. సింఘానియా గ్రూప్ చైర్మన్ గౌతమ్ హరి సింఘానియా మాట్లాడుతూ... విద్యార్థులను ఉన్నత సాంకేతిక పరిజ్ఞానంతో నైపుణ్యవంతంగా తయారు చేయడమే తమ లక్ష్యమని అన్నారు. పిల్లలకు మరింత ప్రభావవంతమైన, ఆకర్షణీయమైన అభ్యసన విధానాల్లో బోధన చేసేందుకు వీలుగా ఉపాధ్యాయుల సామర్థ్యాలను బలోపేతం చేసేందుకు విజయవాడ, వైజాగ్, అమరావతిలో శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. పాఠ్యాంశాల్లో సాంకేతికతను సమగ్రపరచడం, ఆంగ్లంలో విద్యార్థుల కమ్యూనికేషన్ నైపుణ్యాలను బలోపేతం చేయడం ద్వారా విద్య నాణ్యతను పెంచడం ఈ సహకారం లక్ష్యం. ఉపాధ్యాయులను ఆధునిక సాంకేతికతతో సన్నద్ధం చేయడంతోపాటు డిజిటల్ సాధనాలను ఉపయోగించేలా శిక్షణ ఇస్తాం. ఆంగ్ల భాషా ప్రావీణ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వల్ల ఉన్నత విద్య, కెరీర్ అవకాశాలకు అవసరమైన అవసరమైన నైపుణ్యాలు కలిగిన విద్యార్థులు తయారవుతారని అన్నారు.

సింఘానియా గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరక్టర్ రేవతి శ్రీనివాసన్ మాట్లాడుతూ... విద్య ప్రగతికి పునాది, ఈ భాగస్వామ్యం ద్వారా స్థానిక తరగతి గదులకు ప్రపంచ ఉత్తమ పద్ధతులను పరిచయం చేయడమే మేము లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉపాధ్యాయుల శిక్షణ, సాంకేతికతతో కూడిన అభ్యాసం, ఆంగ్ల ప్రావీణ్యంపై ద ృష్టి సారించాం. విద్యార్థులను విద్యాపరంగా సుసంపన్నం చేయడమే కాకుండా భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యవంతమైన విద్యను పొందేలా చేస్తుంది. ఈ భాగస్వామ్యం అకడమిక్ ఎక్సలెన్స్, సమగ్ర అభివ ృద్ధిని పెంపొందించడానికి దోహద పడుతుంది. రాబోయే 5 సంవత్సరాలలో సింఘానియా గ్రూప్ విజయవాడ, కాకినాడ, విశాఖపట్నంలలో ఉపాధ్యాయ శిక్షణ, నైపుణ్యాభివ ృద్ధి, సాంకేతిక అనుసంధానం వంటిపై శిక్షణ ఇచ్చి విద్యాస్థాయిని పెంచుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రేమాండ్స్ ఇండిపెండెంట్ డైరక్టర్ కె.నరసింహమూర్తి, కార్పొరేట్ ఎఫైర్స్ హెడ్ జతిన్ ఖన్నా, సింఘానియా ట్రస్ట్ ప్రిన్సిపాల్ రేవతి శ్రీనివాసన్, కార్పొరేట్ కమ్యూనికేషన్స్ హెడ్ రోహిత్ ఖన్నా, చీఫ్ గార్మెంటింగ్ బిజినెస్ ఆఫీసర్ మనీష్ భారతి, రేమాండ్స్ ఇంజనీరింగ్ బిజినెస్ సిఇఓ గౌతమ్ మైనీ, చీఫ్ ఫైనాన్సియల్ ఆఫీసర్ నవీన్ శర్మ, చైర్మన్ సెక్రటరీ అతుల్ ఖేల్కర్ పాల్గొన్నారు.

# తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు.. వైసీపీ అధినేత జగన్

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని చెప్పారు. నాడు గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి జరగగా... అందులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని జగన్ గుర్తుచేశారు. అదే సత్యవర్ధన్ న్యాయమూర్తి వద్ద వాంగ్మూలం ఇస్తూ.. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పారన్నారు. అయినప్పటికీ వంశీపై ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభితో నాటి గన్నవరం ఎమ్మెల్యే వంశీని అత్యంత దారుణంగా తిట్టించారని జగన్ ఆరోపించారు. అసభ్య పదజాలంతో తిడుతూ పట్టాభి రెచ్చగొట్టారని చెప్పారు. గన్నవరం వెళ్లి సవాళ్లు విసిరారని గుర్తుచేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం పట్టాభి రెచ్చగొట్టడమేనని వివరించారు. పోలీసులు లాఠీచార్జి చేసి అందరినీ చెదరగొట్టారని వివరించారు. ఆ సమయంలో వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ పోలీసులు పక్షపాతం చూపించలేదని, రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారని జగన్ తెలిపారు. అప్పట్లో చేసిన ఫిర్యాదులో వల్లభనేని వంశీ పేరులేదని గుర్తుచేశారు. ఎందుకంటే దాడి జరిగిన సమయంలో వంశీ అక్కడలేరని వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వల్లభనేని వంశీని టార్గెట్ చేశారని జగన్ ఆరోపించారు. ఎలాగైనా వంశీని ఇరికించాలనే కుట్రతో టీడీపీ ఆఫీసుపై దాడి కేసును రీఓపెన్ చేసి, వంశీని 71వ నిందితుడిగా చేర్చారని తెలిపారు. వంశీ ఎట్టిపరిస్థితిలోనూ బెయిల్ పై బయటకు రాకుండా చూడాలనే ఉద్దేశంతోనే... గన్నవరం ఆఫీసును తగలబెట్టే ప్రయత్నం చేశారని వంశీపై కేసు పెట్టారని జగన్ విమర్శించారు. నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలనే ఉద్దేశంతో తప్పుడు కేసు పెట్టారని జగన్ మండిపడ్డారు.

# నాటి ప్రభుత్వ పెద్దలతో కలిసి విక్రాంత్‌రెడ్డి కుట్ర!

## అరబిందోకు వాటాలు బదలాయించాలని కేవీరావుకు బెదిరింపులు

## సీఐడీ తరపున ఏజీ దమ్మాలపాటి వాదనలు



**అమరావతి, ఫిబ్రవరి 18** : 'కాకినాడ డీప్ వాటర్ పోర్ట్, కాకినాడ సెజ్ లో కేవీఆర్ గ్రూపు వాటాలు అరబిందోకు బదలాయించేందుకు అప్పటి ప్రభుత్వ పెద్దలతో కలిసి వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కుమారుడు విక్రాంత్‌రెడ్డి కుట్రపన్నారని అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ తెలిపారు. కేవీ రావు ఫిర్యాదు ఆధారంగా గత ఏడాది డిసెంబరు 2న మంగళగిరి సీఐడీ పోలీసులు నమోదుచేసిన కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ ఏ-1 వై.విక్రాంత్‌రెడ్డి దాఖలుచేసిన పిటిషన్‌పై ఏజీ మంగళవారం సీఐడీ తరపున వాదనలు వినిపించారు. 'వాటాల బదలాయించేనాటికి పోర్టు లాభాల్లో నడుస్తోంది. రూ.2,600 కోట్లు విలువ చేసే 41శాతం వాటాను కేవలం రూ.480 కోట్లకే చేజిక్కించుకున్నారు. ఆడిట్ సంస్థ 2020 మార్చిలో నివేదిక ఇవ్వగా 2021 జనవరి వరకు మారిటైమ్ బోర్డు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. కాకినాడ పోర్టు, సెజ్‌లలో కేవీఆర్ గ్రూపు వాటాలన్నీ అరబిందోకు బదిలీ అయ్యి.. వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపేవరకు మౌనంగా ఉన్న బోర్డు ఆ తర్వాత చర్యలు ప్రారంభించింది. ప్రభుత్వానికి రూ.9 కోట్లు మాత్రమే నష్టం జరిగిందని పీకేఎఫ్ సంస్థ సవరించిన ఆడిట్ రిపోర్టుకు ఆమోదం తెలిపింది. అప్పులను పరిగణనలోకి తీసుకున్న తర్వాతే రూ.400 కోట్లకు కాకినాడ సెజ్‌లోని కేవీరావు వాటాను కొనుగోలు చేసేందుకు జీఎంఆర్ సంస్థ ఒప్పందానికి వచ్చింది. అందుకు విరుద్ధంగా రూ.12 కోట్లు చెల్లించి సెజ్‌లోని వాటాలను అరబిందోకు బదలాయించారు. కాకినాడ పోర్ట్, సెజ్‌లకు సంబంధించి 2020 మార్చిలో పీకేఎఫ్ ఆడిట్ సంస్థ నివేదిక సమర్పించాక అదే ఏడాది మే, జూన్ నెలల్లో అప్పటి ముఖ్యమంత్రి నేత ృత్వంలో ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. ఈ భేటీలో అదనపు డీజీ పి.సీతారామాంజనేయులు, ఏసీబీ అధికారులు పాల్గొన్నారు. అందుకు సంబంధించి మీటింగ్‌లో పాల్గొన్న వ్యక్తి సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద మేజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం ఇచ్చారు. పిటిషనర్ అప్పటి ముఖ్యమంత్రికి దగ్గర బంధువు.. రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డికి కుమారుడు. వాటాల బదలాయింపు కోసం కేవీరావును బెదిరించారనేందుకు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి. బెయిల్ మంజూరు చేస్తే దర్యాప్తునకు ఆటంకం కలుగుతుంది. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేయండి' అని కోరారు. కేవీరావు తరఫున సీనియర్ న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, విక్రాంత్‌రెడ్డి తరఫున సీనియర్ న్యాయవాది టి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. అన్ని పక్షాల వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వు చేస్తున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి ప్రకటించారు.

# అది మహాకుంభ్ కాదు... మృత్యుకుంభ్

ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం మహా కుంభమేళాపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అది మహా కుంభ్ కాదు... మ ృత్యు కుంభ్ అని అభివరి?ంచారు. కుంభమేళా అంటే తనకు గౌరవం ఉందని, పవిత్ర గంగమ్మ తల్లి అంటే తనకు పూజ్యభావం ఉందని తెలిపారు. కానీ యూపీలో జరుగుతున్న మహా కుంభమేళాకు వెళ్లి ప్రజలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కేవలం వీఐపీల కోసమే ఏర్పాట్లు చేసిందని, సామాన్యులకు కనీస సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని మమతా విమర్శించారు. కుంభమేళాలో సంపన్నులు రూ.1 లక్ష ఖర్చు చేసి టెంట్లు సొంతం చేసుకుంటున్నారని, కానీ పేదవాళ్లు అంత ఖర్చు చేయగలరా? అని ప్రశ్నించారు. తొక్కిసలాట జరిగే అవకాశాలున్నాయని తెలిసినప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేశారు? అని యోగి ప్రభుత్వాన్ని నిలదీశారు. ఓ ప్రణాళిక లేకుండా ఇంతటి భారీ కార్యక్రమం నిర్వహిస్తున్నారని మమతాబెనర్జీ ధ్వజమెత్తారు.

# పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

అందుకు సంబంధించి 2021 సెప్టెంబరు 3న రూ.15,74,283 ప్రభుత్వం నుం చి వి డుదలయ్యాయి. ఈ నిధులను టీడీ పీ నేత మానం మురళీమోహన్‌దాసకు చె ల్లించాల్సి ఉండగా అప్పటి పంచాయతీ కార్యదర్శి ( ప్రస్తుతం సంతమాగులూరు మండలం పాతమాగులూరు పంచాయతీ కార్యదర్శి) ఈశ్వరరెడ్డి, సర్పంచ్ గుజ్జుల మల్లిక నేరుగా డ్రా చేసి సర్పంచ్ సోదరుడు చంద్రగిరి వీరారెడ్డికి చెల్లించారని మురళీమోహన్‌దాస అప్పట్లో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువా త మురళీమోహన్‌దాసు మరోసారి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో చీరాల డీఎల్‌పీవో శివనారాయణ డిసెంబరు 18వ తేదీన వి చారణ చేపట్టి సర్పంచ్ మల్లిక, అప్పటి పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరెడ్డి బ్యాంక్ నుంచి నేరుగా డబ్బులు డ్రా చేసినట్లు గుర్తించి జిల్లా అధికారులకు నివేదిక అందజేశారు. 3 నెలల పాటు సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు వారం కిందట ఉత్తర్వులు ఇ చ్చారు. అప్పటి చినకొత్తపల్లి పంచాయతీ కార్యదర్శి (ప్రస్తుత సంతమాగులూరు మండలం పాతమాగులూరు కార్యదర్శి) ఈశ్వరరెడ్డిని సస్పెండ్ చేస్తూ మంగళవారం కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.

# జగన్ అనే వ్యక్తి మా జిల్లాలో పుట్టడమే దరిద్రం: ఆదినారాయణరెడ్డి

వైసీపీ అధినేత జగన్ పై జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి మండిపడ్డారు. జగన్ లాంటి వ్యక్తి కడప జిల్లాలో పుట్టడమే దరిద్రమని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని జగన్ జైల్లో పరామర్శించడంపై ఆయన మండిపడ్డారు. వంశీ చేయని తప్పు లేదని అన్నారు. జైలు పక్షులన్నీ త్వరలోనే ఒకే చోటుకు చేరతాయని చెప్పారు. జగన్ త్వరలోనే మళ్లీ జైలుకు వెళతారని... అందుకే జైలు గోడలు చూసేందుకు పరామర్శల పేరుతో జైలుకు వెళుతున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. జగన్ లాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరాడని చెప్పారు. వైసీపీ అనేది డైనోసార్ పార్టీ అని అన్నారు. సొంత నియోజకవర్గం పులివెందులకు కూడా నీరు ఇవ్వలేని వ్యక్తి జగన్ అని దుయ్యబట్టారు. పేదలకు ఇళ్లు ఇవ్వలేని జగన్... తన సొంతానికి మాత్రం ఆరు ప్యాలెస్ లు కట్టుకున్నారని ఎద్దేవా చేశారు.

# ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై రాహుల్ గాంధీ విమర్శలు

భారత ఎన్నికల సంఘం నూతన ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా జ్ఞానేశ్ కుమార్ నియమితులయ్యారు. ఈ ఎంపికపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగా నియామకం సరికాదని రాహుల్ గాంధీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా అర్ధరాత్రి సమయంలో నిర?యం తీసుకోవడం సరికాదని ఆయన అన్నారు. ఎన్నికల కమిషనర్ ఎంపికకు సంబంధించి కమిటీ సమావేశంలో అభ్యంతరాల నివేదికను మోదీ, అమిత్ షాలకు అందించామని రాసుకొచ్చారు. కార్యనిర్వాహక వ్యవస్థ జోక్యం లేని స్వతంత్ర ఎన్నికల కమిషన్‌లో అత్యంత ప్రాథమిక అంశం ఎన్నికల సంఘం కమిషనర్, ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎంపిక ప్రక్రియ అని తెలిపారు సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ అర్ధరాత్రి సమయంలో నూతన సీఈసీని ఎంపిక చేశారని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ నియామకంపై సుప్రీంకోర్టులో 48 గంటల్లో విచారణ జరగనుందని, ఈ క్రమంలో ఎన్డీయే ప్రభుత్వం తీసుకున్న నిర?యం సరికాదని పేర్కొన్నారు.

# ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి 20 రాష్ట్రాల సీఎంలు, రైతులు!

ఎల్లుండి ఢిల్లీ నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార మహొత్సవానికి 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, 50 మందికి పైగా సినీ, పారిశ్రామిక ప్రముఖులు, విదేశీ రాయబారులు, కేంద్ర మంత్రులు, బీజేపీ అగ్రనేతలు హాజరు కానున్నారు. ఇటీవల జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. దాదాపు 27 సంవత్సరాల తర్వాత దేశ రాజధానిలో బీజేపీ ప్రభుత్వం కొలువుదీరనుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించేందుకు విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకకు పలువురు సినీ ప్రముఖులతో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్తలను కూడా ఆహ్వానించినట్లు సమాచారం. వీరే కాకుండా, ఢిల్లీకి చెందిన పలువురు రైతులు, మురికివాడల నివాసితులు, కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను సైతం ఆహ్వానించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్, స్వామి చిదానంద, బాబా భాగేశ్వర్ ధీరేంద్ర శాస్త్రి హాజరు కానున్నారని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఎల్లుండి సాయంత్రం 4.30 గంటలకు నూతన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు బీజేపీ వర్గాలు వెల్లడించాయి. అయితే, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనేది ఇంకా ప్రకటించలేదు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేశ్ వర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రేపు బీజేపీ శాసనసభా పక్షం సమావేశమై, శాసనసభా పక్ష నేతను, మంత్రులను ఎన్నుకోనుంది.

# సీఎం చంద్రబాబు కృషి వల్లే అది సాధ్యమైంది: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు క ృషితోనే కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి కేటాయింపులు పెరిగాయని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులతో జల్‌జీవన్ మిషన్ లో రూ. 15వేల కోట్ల నష్టం వచ్చిందన్నారు. కానీ, చంద్రబాబు విజ్ఞప్తి మేరకు ఆ స్కీమ్ ను కేంద్రం మరో ఏడాది పొడిగించిందని చెప్పారు. గత సర్కార్ చేసిన తప్పులు ఇప్పుడు నిధుల సమీకరణకు అడ్డంకిగా మారాయని అన్నారు. అయితే, చంద్రబాబు క ృషితో ఎన్నడూ లేని విధంగా గత ఏడు నెలల్లో ఏపీకి కేంద్రం సహకారం అందించిందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం నడుస్తోందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు.

# జగన్ ను కలవాలంటూ చిన్నారి ఏడుపు... మాజీ సీఎం ఏం చేశారంటే...!

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విజయవాడ పర్యటనలో ఒక ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పరామర్శించి గాంధీనగర్ జిల్లా జైలు నుంచి తిరిగి తాడేపల్లి బయలుదేరుతున్న సమయంలో ఒక అభిమాని తన కుమార్తెను తీసుకుని జగన్ ను కలిసేందుకు వచ్చారు. అప్పటికే అక్కడ పెద్ద ఎత్తున కార్యకర్తలు, అభిమానులు ఉండడంతో ఆ రద్దీలో కలవలేననుకున్న చిన్నారి ఒక్కసారిగా ఏడ్చింది. అది గమనించిన మాజీ సీఎం తన కాన్వాయ్ ను ఆపి ఆ చిన్నారిని దగ్గరకు తీసుకుని నుదిటిపై ముద్దాడారు. దాంతో ఆ పాప కూడా తిరిగి జగన్ ను ముద్దాడింది. అనంతరం సెల్ఫీ కూడా దిగారు. దీంతో ఆ చిన్నారి ఆనందానికి హద్దుల్లేవు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇక ఈరోజు వల్లభనేని వంశీతో జగన్ ములాఖత్ అయ్యారు. దాదాపు అర్ధగంట పాటు ఆయనతో ముచ్చటించారు. జగన్ వెంట వంశీ భార్య పంకజశ్రీ కూడా ఉన్నారు. కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసు ఫిర్యాదుదారైన సత్యవర్ధన్ ను కిడ్నాప్ చేసి బెదిరించారని ఆరోపిస్తూ పోలీసులు వంశీని జైలుకు పంపిన సంగతి తెలిసిందే.

# సంపన్నుల బడ్జెట్ కాదు

## - సామాన్యుల కోసం బడ్జెట్ కావాలని సిపిఎం నిరసన




నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 ,పల్లె వెలుగు :కేంద్ర ఆర్థిక మంత్రి ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్నుల కోసం ఉందని సామాన్యుల సంక్షేమం మరిచి సామాన్యులపై భారాలు వేయడమే పనిగా పెట్టుకుని పేదల నడ్డి విరుస్తున్న బడ్జెట్ కి కొన్ని ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పంపించడం జరుగుతుందని సిపిఎం ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సెంటర్లో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, సిపిఎం నంద్యాల మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్,నరసింహ, వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కమిటీ సభ్యులు జైలాన్,శివ, ప్రజా సంఘాల నాయకులు సుబ్బారావు, శ్రీను, నరసింహ లతోపాటు మరో 40 మంది కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా. నరసింహులు అధ్యక్షత వహించగా సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ మాట్లాడుతూ వ్యవసాయం అను బంధ రంగాలకు కేటాయింపులు పెంచాలని,జాతీయ గ్రామీణ ఉపాదిహామీ పథకానికి 50% కేటాయింపులు పెంచాలని,మున్సిపల్ పట్టణంలో ఉపాదిహామి పథకం ప్రారంభించాలని,దళిత, గిరిజన సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని,జి.డి.పిలో ఆరోగ్యానికి 3%, విద్యారంగానికి 6% కేటాయింపులు పెంచాలని,ప్రజాపంపిణీ కేటాయింపులు పెంచి, ఆహారభద్రత చట్టాన్ని అమలు చేయాలని,ప్రభుత్వ ఆస్తులను ప్రవేటు రంగానికి బదలాయించటాన్ని ఆపాలని,భీమా రంగంలో 100% ఎఫ్డిఐలను ఉపసంహరించాలని,రాష్ట్రాలకు నిధుల బదిలీని పెంచాలని, కేంద్ర ప్రయోజిత పతకాలకు కూడా నిధులను పెంచాలని,కేంద్రం రాష్ట్రాలతో పంచుకునే విభాగంలో చేర్చని పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులను, సర్ చార్జీలను రద్దుచేయాలని కోరుతూ ఈనెల 20వ తేదీన నంద్యాల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం దగ్గర జరిగే నిరసన కార్యక్రమం చేయడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమంలో పట్టణంలోని మేధావులు, కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# మిరప రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి,

## రైతు సంఘం డిమాండ్




కౌతాళం పల్లె వెలుగు ఫిబ్రవరి 18 కర్నూలు జిల్లాలో కౌతాళ%శీ% మండలంలో ఈ సంవత్సరం వర్షాలు ముందుగా రావడం వల్ల రైతులు అందరూ మిరప పంటను వేయడం జరిగింది. కౌతాళం మండలంలో దాదాపు 8,9 వేల ఎకరాలలో మిరప పంటను చేసినారు. ఎకరాకు రూ 1.50 నుంచి 2 లక్షల రూపాయల పైచిలుకు పెట్టుబడి పెట్టినారు . సేద్యము, విత్తనాలు ,ఎరువులు, పురుగుమందులు, కూలీలు తెగులు వల్ల మి రప రైతులు చాలా నష్ట పోయినారు. దిగుబడి ఎకరాకు రెండు నుంచి మూడు క్వింటాలకు నుంచి రావడం లేదు. ఆ మిరప కూడ ధర క్వింటాలుకు 9000 నుంచి 12 వేల రూపాయలు కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఎగుమతిని రద్దు చేయడం వల్ల ధర పూర్తిగా పడిపోయింది. రైతులను దృష్టిలో ఉంచు కొని ఎగుమతి పెంచి క్వింటాలకు 500,00 రూపాయలు మద్దతు ధర ఇవ్వాలని, రైతులు మిరప కోసం బ్యాంకులో తీసుకున్న రుణాలు రద్దు చేయాలని, మిరపకు క్రాప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, మిరప రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కే మల్లయ్య డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి బి. ఈరన్న రైతు సంఘం నాయకులు ఉ లిగయ్య, హనుమంతు ,వీరేష్ ,మా భాష రామలింగ పాల్గొన్నారు.

# కరెంటు బిల్లులు సకాలంలో చెల్లించి అధికారులకు సహకరించండి



దొర్నిపాడు ఫిబ్రవరి 19 పల్లె వెలుగు మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలోని ఆయా గ్రామాలలో ఉన్నకరెంటు వినియోగదారులు కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించి అధికారులకు సహకరించాలని లైన్మెన్ నాగయ్యఅదే విధంగా ఆయా గ్రామాల్లోనిలైన్మెన్లు కోరారు ఈ సందరరేగా లైన్మెన్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కరెంట్ బిల్లులు సకాలంలో చెల్లించిన వారి సర్వీసును తొలగిస్తామని ఆయన అన్నారు సకాలంలో బిల్లు చెల్లించకపోవడం వల్ల అపరాధ రుసుముచెల్లించడం ద్వారా వినియోగదారులు నష్టపోతున్నారన్నారు కావున బిల్లులు త్వరగా చెల్లించి సహకరించాలని ఆయన కోరారు

# ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌రద్దు...

## భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలి..



వెలుగోడు పల్లె వెలుగు: వెలుగోడు మండలం వెలుగోడు స్థానిక ఎరువుల డీలర్ల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే లైసెన్సు రద్దు చేస్తానని, ప్రస్తుతం వరి పంట పిలక నుండి కంకి దశలో ఉన్నందున రైతులకు ఎకరానికి ఒక్క బస్తా సగటున ఒక రైతుకు 5 బస్తాల వరకు మాత్రమే యూరియా ఇవ్వాలని ఏఓ డీలర్లను హెచ్చరించారు. స్టాక్ రిజిస్టర్లు సేల్ బిల్స్ రికార్డులు ఏవో పరిశీలించారు. మరియు వెలుగోడు మండలం అబ్దుల్లాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... రైతులు భూసార పరీక్ష ఆధారిత ఎరువులు మాత్రమే వాడాలని, విచక్షణ రహితంగా ఎరువులు వాడకం వలన పంటకు చీడపీడలు ఆశించే నష్టం చేకూరుస్తుందని సిఫారసు మేర ఎరువులు వాడాలని రైతులను ఏఓ కోరారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలు సబ్సిడీలు పొందడానికి భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని 11 అంకెల విశిష్టత సంఖ్యను పొందాలని ఏఓ తెలిపారు.






# అది బ్రిటిష్ వాళ్ళు మన దేశాన్ని పాలిస్తున్న కాలం



మంత్రాలయం ఫిబ్రవరి18 పల్లె వెలుగు ప్రతినిధి)28 ఏళ్ల యువకుడిని అండమాన్ చెరసాలలో బంధించారు. బ్రిటిష్వారు అతనితో నూనె తీయడానికి, తాళ్లుతయారు చేయడానికి రోజంతా మిల్లులో ఎద్దులా పనిచేయించే వారు. ఆయన ఖైదీలందరికీ విద్యను అందిస్తున్నాడు, వారిలో దేశభక్తి భావాలను బలోపేతం చేస్తున్నాడు మరియు అదే సమయంలో గోడలు, ముళ్ళు మరియు మేకులను కొట్టి సాహిత్యాన్ని స ృష్టిస్తున్నాడు. ఆయన పేరు వినాయక్ దామోదర్ సావర్కర్. అతనికి ఆత్మహత్య ఆలోచనలు వచ్చేవి. అతను గతంలో ఇతర ఖైదీలు ఆత్మహత్య చేసుకున్న కిటికీ వైపు చూస్తూఉండేవాడు నొప్పి భరించలేనంతగా మారుతోంది. హింస యొక్క పరిమితి దాటుతోంది. చీకటి ఆ కణాలనే కాకుండా అతని హ ృదయాన్ని, మనస్సును కూడా ఆవరించింది. అతను రోజంతా ఎద్దు లాగా పనిచేసేవాడు. ఇలాగే 11 సంవత్సరాలు గడిచాయి. ఖైదీలు అతన్ని ఎంతగా గౌరవించారంటే, అతను నిరాకరించినప్పుడు కూడా, వారు అతని పాత్రలు, బట్టలు మొదలైనవి ఉతికేవారు. మరియు అతని పనిలో అతనికి సహాయం చేసేవారు. బ్రిటిష్ వారు ఇతర ఖైదీలను సావర్కర్ నుండి దూరంగా ఉంచడానికి ప్రయత్నించారు. చివరికి, అతను ఇతర ఖైదీలను కూడా ఆత్మహత్య చేసుకోకుండా నిరోధించాడు. నానాసాహెబ్ పీష్వా, మహారాణి లక్ష్మీబాయి, వీర్ కున్వర్ సింగ్ వంటి ఎందరో వీరులు చరిత్రలో సమాధి అయ్యారు. 1857 ను సిపాయిల తిరుగుబాటు అని పిలిచారు. సావర్కర్ రాసిన పుస్తకం ప్రచురణకు ముందే నిషేధించ బడింది. బ్రిటిష్ వారు దాని గురించి ఎంతగా భయపడి పోయారంటే, ఆపుస్తకం భారతదేశానికి చేరకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. సావర్కర్ తన కలం, మనస్సు రెండింటినీ ఉపయోగించి బ్రిటిష్ వారితో పోరాడాడు. సావర్కర్ దళితుల అభ్యున్నతి కోసం క ృషిచేశాడు. సావర్కర్ 11 సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించాడు. సావర్కర్ హిందూమతాన్ని తిరిగి పునరుద్ధరించి జాతీయవాద సూర్తిని రగిలించాడు. సావర్కర్ సాహిత్య శైలిలో నిషా?తుడైన యోధుడు. స్వాతంత్ర్యం తర్వాత వారు ఏమి పొందారు? అవమానం. గాంధీ హత్య కేసులో సావర్కర్‌ను నిందితుడిగా చేర్చారు. అతన్ని అరెస్టు చేశారు. అతనికి పింఛను కూడా ఇవ్వలేదు. అతన్ని హింసించారు. అతను 60లలో మళ్ళీ అరెస్టు చేయబడ్డాడు మరియు నిషేధించబడ్డాడు. ఆయనకు బహిరంగ సభలకు హాజరు కావడానికి అనుమతి లేదు. ఇదంతా జరిగింది ఆయన తన జీవితాన్ని ఏభారతదేశంలో స్వాతంత్ర్యం కోసం గడిపాడో ఆ భారత దేశంలోనే. ఆస్వాతంత్ర్య ప్రేమికుడు ఏదేశంలో స్వాతంత్ర్యం పొందడానికి దోహదపడ్డాడో అదే దేశంలో తన స్వేఛనే కోల్పోయాడు. లాల్ బహదూర్ శాస్త్రి గారు ప్రధానమంత్రి అయినప్పుడు, ఆయనకు పెన్షన్ వచ్చింది. కాలాపానీ లోని ఖైదీలకు ఓపిక పట్టమని ఆయన చెప్పేవాడు, ఈ ప్రదేశం తీర్థయాత్ర స్థలంగా మారే రోజు వస్తుంది. నేడు, ప్రపంచవ్యాప్తంగా మనల్ని ఎగతాళి చేస్తున్నప్పటికీ, ఒకప్పటి ప్రజలు అంటున్నారు, చూడండి, భారతీయ ఖైదీలను ఈచెరసాలలో ఉంచారని. ఆ సమయంలో ఇక్కడ ఆ ఖైదీల విగ్రహాలు ఉంటాయని సావర్కర్ చెప్పేవారు. ఈరోజు మీరు అండమాన్ వెళితే, మీరు నేరుగా 'వీర్ సావర్కర్ అంతర్జాతీయ విమానాశ్రయం లో దిగుతారు. ఆయన విగ్రహాన్ని సెల్యులార్ జైలులో ఏర్పాటు చేశారు.ప్రధానమంత్రి కూడా సావర్కర్ నుంచిన గదిలోకి వెళ్లి ధ్యానం చేస్తారు.

# అంగన్వాడి వర్కర్స్ కు ఆరు రోజుల శిక్షణ



దొర్నిపాడు ఫిబ్రవరి 18 పల్లె వెలుగు దొర్నిపాడుమండలంలోని ఆయా గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడి వర్కర్స్ కు ఫౌండేషన్ లిటరసీ న్యూమరాసి జ్ఞాన జ్యోతి పై ఆరు రోజులు శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి మనోహర్ రెడ్డితెలిపారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానము నిపున్ లక్షణాలకు అనుగుణంగా ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయనతెలిపారు అందరూ సమయపాలన పాటించి ఆరు రోజుల శిక్షణ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి ,జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, కెఆర్పి ,రజాక్ బాషా సూపర్వైజర్ ప్రభాక రమ్మ,దీప్తి డిఆర్పి తహేర్ ,విజయ రాజు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు

# దేవుడు నిన్ను రక్షిస్తాడని నమ్ముతున్నావా?



మంత్రాలయం ఫిబ్రవరి 18,పల్లె వెలుగు (ప్రతినిధి) భగవంతుని పట్ల మనకు ఎంతభక్తి ఉన్నా భగవంతుడు మనకు అన్నింటి ద్వారా వస్తాడని గుడ్డిగా నమ్మడం పొరపాటు. భగవంతుడు తన భక్తులను ఎవరి ద్వారానైనా తప్పకుండా రక్షిస్తాడు. ఆయన ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం మన నైపుణ్యం. దీన్ని అర్థం చేసుకోవడానికి ఈ కథనాన్ని పూర్తిగా చదవండి. ఒక ఊరిలో ఒక దేవుని భక్తుడు ఉండేవాడు. అతని ఏకైక ఆలోచన దేవుడు. అతను ఎప్పుడూ దేవుణి? మాత్రమే ప్రార్థిస్తాడు. ఒకరోజు అతని గ్రామంలో భయంకర మైన భారీవర్షం, తుఫాను మరియు వరదలు వచ్చాయి. ఇది చూసి గ్రామస్తులు భయాందోళనకు గురై గ్రామం విడిచి వెళ్లిపోయారు.అప్పుడు ఎవరో భగవంతుని భక్తుని వద్దకు వచ్చి, 'అయ్యా! ఈగ్రామంలో ఉండటం సురక్షితం కాదు. మీరు కూడా మాతో రండి. ఇక్కడి నుంచి వెళ్దాం అంటాడు. దానికి భక్తుడు, దేవుడు నన్ను ఆదుకుంటాడు. నువ్వు వెళ్ళు అని అతన్ని పంపించేస్తాడు.ఇప్పుడు వాన నీరు నడుము వరకు చేరింది. పడవపై వెళ్లిన ఓవ్యక్తి వర్షం ఇప్పుడే ఆగేలా కనిపించడం లేదు. ప్రభువు నన్ను చూసి, మాతో పాటు పడవలోరండని చెబుతాడు. నువ్వు వెళ్లిపో అని చెప్పి పంపిస్తాడు. ఇప్పుడు మెడవరకు నీరు వస్తుంది. హెలికాప్టర్‌లోని రక్షకులు తాడును కిందకి దింపి సార్ ఇది పట్టుకుని పైకి తీసుకు రండి అని పిలిచారు. భగవంతుడు నన్ను రక్షిస్తాడు అని భక్తుడు వారిని పంపించాడు. వెంటనే భక్తుడు మరణిస్తాడు. ఇప్పుడు ఆ భక్తుడు కోపంతో దేవుడి దగ్గరకు వెళ్లి నీవు దుర్మార్గులను, దొంగలను, తాగుబోతులందరినీ రక్షించావు. కానీ నిన్ను నమ్మిన నన్ను ఒంటరిగా వదిలేశావు అని అడుగుతాడు. అప్పుడు దేవుడు ఇలా అంటాడు, మొదట నేను నిన్ను రక్షించడానికి ఒక మనిషిని పంపాను. అప్పుడు నేను ఒక పడవ పంపాను. చివరకు హెలికాప్టర్ పంపాను. నువ్వు రాకుంటే నేనేం చేయగలనని అడిగాడు. దేవుడే వచ్చి వరం ఇవ్వడు. ఎవరైనా మీకు అవకాశం ఇస్తారు. దాన్ని సక్రమంగా వినియోగించుకుని జీవితంలో ముందుకు సాగడం మన చేతుల్లోనే ఉంది. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనే భ్రమనుంచి బయటకు వచ్చి నిన్ను నీవు కాపాడుకో.

# మానవుడి మనసు అత్యంత చంచలమైనది.

## -దాని నియంత్రణ అత్యంత కష్టతరం.



మంత్రాలయం ఫిబ్రవరి 18 పల్లె వెలుగు (ప్రతినిధి) ఒక కుందేలును బంధించాలంటే దాని చెవులనే పట్టుకోవాలి. బాతు అయితే మెడను, కోడి కాళ్లను పట్టుకొనిదాన్ని మోసుకెళ్ళాలి. అప్పుడే అవి మననుంచి దూరంగా జారిపోకుండా, పారిపోకుండా ఉంటాయి. మర్కటంలా అతి చంచలమైన మనసును బంధించడం అంత సులువు కాదు. ఎంతో కష్టపడి సాధన చేస్తేనే మనసు మన వశమయ్యే అవకాశం ఉంటుంది. మహాభారత యుద్ధ సమయంలో అర్జునుడు, తనతో యుద్ధం చేయడానికి సన్నద్ధంగా ఉన్న బంధువులను చూసి, విషాదంతో ధనుస్సు, అక్షయ తూణీరం వదిలేసి, సాగిల పడ్డాడు. అప్పుడు క ృష? పరమాత్ముడు అర్జునుడికి ధర్మసూక్ష్మాలు, జీవిత సత్యాలు బోధించి, అతడిని యుద్ధోన్ముఖుడ్ని చేస్తాడు. ఆసమయంలో శ్రీక ృష?డు అర్జునుడికి చేసిన ఉపదేశమే భగవద్గీత. అప్పుడు శ్రీక ృష?డు అర్జునుడికి మనిషి ఎందుకు తన మనసును తన ఆధీనంలోకి తెచ్చుకోవాలో తెలియజెప్పాడు. ఆసమయంలో, తన మనసును అదుపులో పెట్టు కోవడం అత్యంత కష్టతరంగా ఉందని అర్జునుడు భగవంతుడికి విన్నవించాడు. అప్పుడు ఏఉపాయాలు, ఏప్రయత్నాల చేత మనసును తమ వశం చేసుకోవచ్చో శ్రీక ృష?డు. సవ్యసాచికి తెలిపాడు. రామాయణంలో రావణాసుర, కుంభకర?, విభీషణులు సోదరులు. రావణాసురుడు మహా శివభక్తుడు. ధర్మనిష్టలను అనుసరించేవాడు. సీతాదేవి గురించి, ఆమె అందచందాల గురించి, తన సోదరి శూర్పణఖ ద్వారా విన్నాక అతడి మనసు నియంత్రణ కోల్పోయింది. సీతదేవినే చెరపట్టాడు. కుంభకరు?డు బ్రహ్మ కోసం తపస్సు చేసి వరాన్ని పొందాడు. కాని ఆ వరం కోరుకునే సమయానికి, సరస్వతీ దేవి అతడి మనసును ప్రభావితం చేసింది. అందుచేత మనో నియంత్రణ కోల్పోయి, తనకు ఆరు మాసాలు నిద్రపోయేలా వరం ఇమ్మని బ్రహ్మను అడిగాడు. వైకుంఠంలో జయవిజయులు ద్వారపాలకులుగా తమ విధులను ఎంతో జాగ్రత్తగా నిర్వహించేవారు. వైకుంఠంలో తాము ద్వార పాలకులమన్న గర్వం క్రమంగా వారిలో అహంకారం నింపింది. ఒకసారి శ్రీమహావిష?వు వైకుంఠంలో లక్ష్మీ దేవితో సహా, విశ్రమిస్తున్నాడు. ఆసమయంలో బ్రహ్మ కుమారులైన సనకాదిక ఎళీళీషులు నలుగురు, తమక త్యంత ఇష్టుడైన శ్రీమహావిష?వును దర్శించడానికి వెళ్ళారు. జయ విజయులు వారిని లోపలికి పోనీయలేదు. బాలకులుగా కనిపించిన ఆఎళీళీషుల్ని చూసి వారు పరిహా సించారు. ఎళీళీషులు ఎంత వేడుకున్నా వారిని స్వామి దర్శనానికి పంపలేదు. అప్పుడు ఎళీళీష లు.ద్వారపాలకులను శపిస్తారు. మన మనసు నియంత్రణలో లేకపోతే లోకంలో అనవసర వివాదాలు. అధర్మమైన కోరికలు పీడిస్తాయి. భగవంతుడి సన్నిధి కోరుకుంటే, ఆప్రయాణం ఎటువంటి మానసిక అవరోధాలు లేకుండా, ఏకోన్ముఖంగా సాగాలి. మనసును పూర్తిగా అధీ నంలో ఉంచుకుంటే కానీ, అది సాధ్యం కాదు. కానీ మనోనియంత్రణను జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే మన జీవనయానం, జీవితాంతర ప్రయాణం సుఖంగా సంతోషంగా ఉంటాయి.

# హిందూ సంస్కృతి అనేది భారతదేశ వారసత్వసంపద.



మంత్రాలయం ఫిబ్రవరి18 పల్లె వెలుగు (ప్రతినిధి) ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందూ ప్రజల ఆధారంగా అభివ ృద్ధి చెందిన ఒక సమ ృద్ధి, వైవిధ్యపూర?, మరియు దీరికాలిక సంస్క ృతి. ఈసంస్క ృతిలో వివిధ ఆచారాలు, సంప్రదాయాలు ఉన్నాయి. అవి సమాజం, ధర్మం, జీవనశైలి, భక్తి, నైతికత మరియు తాత్త్వికత పట్ల ప్రగాఢమైన అవగాహనను ప్రతిబింబిస్తాయి. హిందూ సంస్క ృతిలో దేవతల పూజ, యజ్ఞాలు, వ్రతాలు ప్రధానమైన ఆచారాలుగా ఉన్నాయి. హిందువులు శివుడు, విష?వు, దుర్గాదేవి, గణేశుడు వంటి అనేక దేవతలను పూజిస్తారు. ఈ పూజలు, ప్రత్యేకమైన పండుగల రోజుల్లో, వారి భక్తి భావనను ప్రదర్శిస్తాయి. ప్రతీ పూజలో తీర్థ ప్రసాదాలు అందిస్తారు. దేవుడికి నైవేద్యంగా సమర్పించినదాన్నే భక్తులకు అందిస్తారు. అయితే దేవుడి ప్రసాదంలో ఎక్కడా ఉల్లి, వెల్లుల్లి వాడరు. దీనివెనుక పెద్ద పురాణ గాథ ఉంది. ఉల్లి, వెల్లుల్లి వాడకం దేవుడి నైవేద్యాలలో కొన్ని పరమార్థిక కారణాలపై ఆధారపడి ఉంటుంది. ఇవి జ్యోతిష, ఆధ్యాత్మికత మరియు భారతీయ సంస్క ృతిలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. **ఆధ్యాత్మిక ద ృష్టికోణం:** ఉల్లి, వెల్లుల్లి వంటివి తేలికపాటి జీర? సంబంధిత ఆహారంగాభావించబడతాయి. ఇవి కొన్ని హిందూ సంప్రదాయాల్లో 'తమసిక్' ఆహారాలుగా పరిగణించబడతాయి. 'తమసిక్' అంటే అశుభం, నశనాత్మకమైన దిశగా జరగడం. ఈ ఆహారాలు శరీరంలో నెమ్మదిని, అశాంతిని తీసుకురావచ్చు. అందువల్ల, దేవతలకు నైవేద్యంగా ఉల్లి, వెల్లుల్లి వాడటం కొన్ని సంప్రదాయాలలో ఎందుకో నిషేధించడం జరిగింది.

**పశుపతి లక్షణాలు:-** ఉల్లి, వెల్లుల్లి కూడా పశువులు, కీటకాలు ఆకట్టుకునే వాసన కలిగి ఉంటాయి. ఈవాసనలో ఈకూరగాయలు పశువులుగా భావించబడతాయి, అవి పవిత్రతకు అనుకూలం కాదు. రాక్షసులనోటి నుంచి వచ్చినవిగా ఇక ఉల్లి, వెల్లుల్లి రాక్షసుల నోటి నుంచి వచ్చిన అమ ృత బింధువులతో ఏర్పడినవిగా భావిస్తారు. పాలసముద్రం మధిస్తూ ఉన్నప్పుడు వచ్చిన అమ ృతాన్ని దేవతలు, రాక్షసులకు పంచుతుండగా.. విష?మూర్తి గమనించి రాక్షసులకు అమ ృతం దక్కకూడదని భావిస్తారు . దీంతో వెంటనే తన సుదర్శన చక్రం సాయంతో రాక్షసుల తలలను నరుకుతారు. అయితే అప్పటికే నోట్లోకి వెళ్లిన అమ ృత బిందువుల కారణంగా తలలకు మరణం లేదు. అయితే తలలు తెగి పడుతున్న సమయంలో రాక్షసుల నోటి నుంచి బయట పడిన అమ ృత బిందువుల కారణంగానే ఉల్లి, వెల్లుల్లి ఉదవించినట్లు భావిస్తారు. ఈకారణంగా కూడా దేవుళ్ల నైవేద్యాల్లో పూజారులు ఉల్లి, వెల్లుల్లి వాడరు. ఆరోగ్య ప్రయోజనాలు:- ఉల్లి, వెల్లుల్లి ప్రాముఖ్యంగా ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉండటంతో వాటిని సాధారణంగా రోగనివారణకు ఉపయోగిస్తారు. కానీ, దేవతలకు ఇవ్వడానికి ఈఆహారాలు పగిలిపోయిన లేదా అసాధారణ రుచులను తీసుకురావచ్చు, అందువల్ల ఈరెండు కూరగాయలు నైవేద్యంగా వాడటం మాని వేయబడింది. ఈకారణాలవల్ల, హిందూ మతంలో ఉల్లి, వెల్లుల్లి వాడకం, ముఖ్యంగా పూజలకు సంబంధించి, కొన్ని ప్రాంతాలకు మాత్రం పరిమితం అవుతోంది.

# గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించండి



## -జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . పల్లె వెలుగు ):ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనులు జరిగేలా రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ ఆదేశించారు. మంగళవారం రుద్రవరం మండలం బీరవోలు గ్రామంలో జరుగుతున్న రీ సర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ సి. విషు?చరణ్ మాట్లాడుతూ మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు 25 ఎకరాలకు మించకుండా రీసర్వే పనుల గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ విస్తీర? కొలతలు అడిగి తెలుసుకుంటూ మార్పులు లేకుండా రికార్డుల్లో వున్న మేరకు సర్వే పనులు చేపట్టాలన్నారు. గ్రామ సరిహద్దు స్థిరీకరణ, స్టోన్ ప్లాంటేషన్ తదితర పనులు కూడా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మ్యుటేషన్ కరెక్షన్స్, మ్యుటేషన్ ట్రాన్స్‌యాక్షన్స్ డేటా ఎంట్రీ కూడ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ ఏడీ జయ రాజ్, మండల తాసీల్ధార్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామంలో నూతన పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి అభ్యంతర లేని ధ్రువీకరణ మంజూరు విష యంపై సంబంధిత స్థలాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు.



## బీసీ లోన్ కుదరఖాస్తు చేసుకున్న వారితో బ్యాంక్ అధికారుల సమావేశం



దొర్నిపాడు ఫిబ్రవరి 18 పల్లె వెలుగు దొర్నిపాడు మండలంలోని ఆయా గ్రామాలను చెందినబీసీ కార్పొరేషన్ ద్వారా లోన్ కు దరఖాస్తుచేసుకున్న వారికి ఈ నెల 19 తేదీన మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు బ్యాంక్ అధికారులతో సమావేశం ఉన్నట్లు ఎంపీడీవో సావిత్రి తెలిపారు, ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన 20 24 25సంవత్సరానికి సంబంధించి ప్రణాళికలతో కూడుకున్న బ్యాంకు బ్రాంచ్ ల వారిగా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఆమె తెలిపారు దొర్నిపాడుమండలంలోని 11 గ్రామ పంచాయతీలకు సంబంధించి జిల్లా వెనుకబడిన సహకార సంఘం స్వయం ఉపాధి పథకాల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న కాపు బలిజ ,తెలగ ,ఒంటరి ,కులాల వారికి ఈనెల 19 ఉదయం 10 గంటలకు సమావేశానికి తప్పక లబ్ధిదారులు హాజరుకావాలని ఆమె కోరారు

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ సర్టిఫికేషన్ కోర్సుపై వెబ్‌నార్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . పల్లె వెలుగు ):శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంగ్లీష్ స్కోర్ ద్వారా బ్రిటీష్ కౌన్సిల్ ఇంగ్లీష్ సర్టిఫికేషన్ కోర్సుపై ఒక రోజు వెబ్‌నార్ నిర్వహించారు. బ్రిటీష్ కౌన్సిల్ ద్వారా విద్యార్థుల కోసం బ్రిటీష్ కౌన్సిల్ ఇంగ్లీష్ స్కోర్ టెస్టింగ్ యాప్‌లో వెబ్‌నార్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సెషన్ విద్యార్థుల ఆంగ్ల భాషలో నైపుణ్యాన్ని పెంపొందించడం మరియు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ధ ృవీకరణ అవకాశాలతో వారికి పరిచయం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. వెబ్‌నార్ కోసం రిసోర్స్ పర్సన్ బార్జోస్ట్ ప్రోకోప్, బ్రిటీష్ కౌన్సిల్, వ్యూహాత్మక ప్రణాళికల అధిపతి, ఇతను ఇంగ్లీష్ స్కోర్ టెస్టింగ్ ప్లాట్‌ఫారమ్‌పై విలువైన అంతర్ద ృష్టులను అందించాడు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన ఈ సర్టిఫికేషన్ విద్యార్థులకు వారి కెరీర్ మార్గాల్లో, ముఖ్యంగా ప్లేస్‌మెంట్‌లు మరియు ప్రపంచ ఉద్యోగ అవకాశాలలో ఎలా ప్రయోజనం చేకూరుస్తుందో ఆయన వివరించారు. బ్రిటీష్ కౌన్సిల్ ఇంగ్లీష్‌స్కోర్ అనేది మొబైల్ ఆధారిత టెస్టింగ్ యాప్, ఇది వినియోగదారులు వారి ఆంగ్ల భాషా నైపుణ్యాలను అంచనా వేయడానికి మరియు మెరుగుపరచడానికి అనుమతిస్తుంది. జాబ్ మార్కెట్‌లో విశ్వాసం మరియు ప్రాముఖ్యతను పొందేందుకు విద్యార్థులు తమ ఇంగ్లీష్ స్కోర్ సర్టిఫికేట్‌లను ఎలా ఉపయోగించుకోవచ్చో ప్రోకోప్ వివరించారు. సెషన్‌లో విద్యార్థులు, పరీక్ష ఫార్మాట్, స్కోరింగ్ సిస్టమ్ మరియు సర్టిఫికేషన్ ప్రక్రియకు సంబంధించి వారి సందేహాలను చురుకుగా పాల్గొని చర్చించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.సుబ్రహ్మణ్యం సర్టిఫికేట్ కోర్సును నిర్వహించి అమలు చేయడంలో ఆంగ్ల విభాగం క ృషిని అభినందించారు. ఇది విద్యార్థుల ఆత్మవిశ్వాసం స్థాయిలను పెంపొందిస్తుందని మరియు వారి మెరిట్‌ను పెంచుతుందని ఆయన అన్నారు. ఈవెంట్ కోఆర్డినేటర్ లావణ్య, మరియు ఫ్యాకల్టీ ఎ.జి.వెంకటేశ్వర్లు, శ్రీలత మరియు శైలజాత ఈ సమర్థవంతమైన పరీక్షా వేదిక వైపు విద్యార్థులను ప్రోత్సహించడంలో ప్రధాన పాత్ర పోషించారు. పరిశ్రమకు సంబంధించిన నైపుణ్యాలను పొందడంలో మరియు వారి ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో విద్యార్థులకు మద్దతుగా ఇటువంటి మరిన్ని సెషన్‌లను నిర్వహించడంలో నిర్వాహకులు గొప్ప ఆసక్తిని కనబరిచారు.





## పారదర్శకంగా లోపాలు లేని భూ రికార్డులు తయారయ్యే విధంగా అధికారులు సర్వే ప్రక్రియ చేపట్టాలి:

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్



తిరుపతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి18: పల్లె వెలుగు కేంద్ర ప్రభుత్వం ద్వారా నక్ష కార్యక్రమం కింద తిరుపతి పట్టణం ఎంపిక కాబడిన నేపథ్యంలో పట్టణంలో సర్వే ప్రక్రియ ద్వారా పారదర్శకంగా లోపాలు లేని భూ రికార్డులు తయారయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం స్థానిక కచ్చపి ఆడిటోరియం నందు కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం నక్ష సర్వే పై వర్క్ షాప్ ను జిల్లా కలెక్టర్ గారు, ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య, డిప్యూటీ మేయర్ లు ముద్ర నారాయణ, ఆర్ సి మునిక ృష?, కార్పొరేటర్ అనిత తదితరులతో కలిసి పాల్గొన్నారు ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ " నక్షా భారత ప్రభుత్వ మార్గ నిర్దేశాల మేరకు చేపట్టడం జరుగుతుందని ఈ సర్వే ద్వారా తిరుపతి పట్టణంలోని పలు భూ సంబంధిత రికార్డులు పూర్తిస్థాయిలో పక్కాగ లోపాలు లేనివిగా తయారవ్వాలని సూచించారు. దేశంలోని 150 సిటీ లను కేంద్ర ప్రభుత్వం గుర్తించి వీటిలో నక్ష అనే ప్రోగ్రాం కింద సర్వే చేపట్టడం జరుగుతుందని అన్నారు. అందులో మన తిరుపతి పట్టణం ఎంపిక కావడం సంతోషం అని అన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా తిరుపతి జిల్లాలో పలు భూ సంబంధిత సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. రీ సర్వేలో చేపట్టిన విధంగానే డ్రోన్ ఫ్లై, ఓ ఆర్ ఐ ఇమేజెస్ తీయడం, గ్రౌండ్ ట్రూథింగ్, గ్రౌండ్ వ్యాలిడేషన్ తదితర ప్రక్రియలు ఉంటాయని తెలిపారు. సదరు నక్ష కార్యక్రమం ద్వారా తిరుపతి పట్టణంలో అధికారులు సర్వే నిర్వహణ చేస్తున్న విషయం సంబంధిత భూమి, ఆస్తి యజమానికి తెలియజేసి ఎలాంటి అపోహలు లేకుండా పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. రికార్డులు సక్రమంగా లేకపోవడం వలన ఒకే భూమిపై పలు రిజిస్ట్రేషన్లు, రికార్డులు తయారవుతున్నాయని భూ సమస్యలకు ఈ నక్ష కార్యక్రమం మంచి పరిష్కారం అవుతుందని తెలిపారు. తద్వారా భూతగాదాలు తగ్గిపోతాయని తెలిపారు. జిఐఎస్ టెక్నాలజీతో పారదర్శకమైన యాజమాన్య హక్కు రికార్డులు, పట్టణంలో పలు సదుపాయాల కల్పన ప్రణాళికల కొరకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎంతో కచ్చితత్వంతో కూడిన నిర?యాలు, ప్రణాళికలు, ల్యాండ్ బ్యాంక్ అందుబాటు ఉన్న వాటిని సక్రమంగా వినియోగించుటకు ఉపయోగపడుతుందని తెలిపారు. సంబంధిత వార్డు అడ్మినిస్ట్రేటర్ మరియు ఎమినిటీస్ సెక్రెటరీ సంబంధిత అధికారులు బాధ్యతగా సర్వే ప్రక్రియ బాధ్యతగా పక్కాగా చేపట్టాలని సూచించారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ తగాదాలు లేని పక్కాగా ఉండే రికార్డులు తయారయ్యేలా నక్షా ప్రోగ్రాం మన భారత ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని, నిష్పాక్ష పాతంగా సర్వే చేపట్టాలని అన్నారు. తిరుపతి నందు పలు భూ సంబంధిత సమస్యలు ఉన్నాయనీ, బయటి దేశాలలో మన జిల్లా వాస్తవ్యులు ఉన్నారని వారికి ఒక భరోసా, ఒక నమ్మకం కలగాలంటే సర్వే పక్కాగా నిష్పాక్షపాతంగా చేపట్టాలి అని కోరారు. ఎమ్మెల్సీ సుబ్రమణ్యం మాట్లాడుతూ సమస్యలు భూ సంబంధితమైనవి ఎక్కువగా ఉంటున్నాయని, పేద వారు ఎక్కువగా వీటితో సతమతమవుతుంటారు అని, సదరు ట్రైనింగ్ బాగా వినియోగించుకుని పక్కాగా ల్యాండ్ రికార్డ్స్ తయారయ్యే లా చూడాలని కోరారు. తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ మౌర్య మాట్లాడుతూ తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నక్షా నేషనల్ జియో ఫేషియల్ నాలెడ్జ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) సర్వే ప్రక్రియను భారత ప్రభుత్వ నిర్దేశాల మేరకు నిర్వహిస్తున్నామని అందులో డ్రోన్ సర్వే, గ్రౌండ్ ట్రూతింగ్, వెక్టైజేషన్, వ్యాలిడేషన్ చేసి పక్కా భూ రికార్డులు నిర్వహణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. తిరుపతి పట్టణం డ్రోన్ సర్వే 30 చ. కిలోమీటర్లు సర్వే చేయడం జరుగుతుందని, డిజిటల్ అసిస్టెంట్స్, ఎమినిటీస్ సెక్రటరీ సంబంధిత అధికారులు జాగ్రత్తగా చేపట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గ్రౌండ్ ట్ర్యూథింగ్, జిఐఎస్ మ్యాపింగ్ పక్కాగా ఉండాలని సూచించారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రాపర్టీ టాక్స్ అసెస్మెంట్, పర్మిషన్ ఉందా లేదా అని పర్యవేక్షణ చేయడానికి ఉపయోగకరంగా ఉంటుంది అని అన్నారు. **అనంతరం నక్ష పోస్టర్ ను కలిసి ఆవిష్కరణ చేశారు.** ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపాలిటీ అదనపు కమిషనర్ చరణ్ తేజ్, ఉప కమిషనర్ అమరయ్య, సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ సర్వేయర్ దేబ బ్రత పాలిత్, జిల్లా భూ రికార్డుల అధికారి అరుణ్ కుమార్, డిసిపి మాహా పాత్ర, తహశీల్దార్ అర్బన్ భాగ్యలక్ష్మి, వార్డు ఎమినీటీస్ , అడ్మిన్, ప్లానింగ్ సెక్రెటరీలు, వి.ఆర్.ఓ.లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రము ఆకస్మికముగా తనిఖీ





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18. పల్లె వెలుగు:నంద్యాల జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా ఆర్ వెంకటరమణ మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును ఆకస్మికముగా తనిఖీ చేశారు. వైద్యాధికారులు మరియు వైద్య ఆరోగ్య సిబ్బంది సమయ పాలన తప్పని సరిగా పాటించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. ఈ తనిఖీ లో భాగముగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము లోని ఓపీ విభాగాన్ని మరియు అక్కడ వున్నటువంటి రోగులకు,వారికి అందె సేవలు మరియు చికిత్సలు,మందులు, వారి పట్ల వైద్యాధికారి మరియు వైద్య ఆరోగ్యసిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారు మరియు ఓపి విభాగములోని రికార్డులను మరియు రిపోర్టులను తనిఖీ చేయడమైనది. ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో జాతీయ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ కార్యక్రమాల ఐఇసి మెటీరియల్ ప్రదర్శన ను అవగాహన కొరకు ప్రజలకు మరియు రోగులకు అందుబా టులో ఉండే విధముగా ప్రదర్శించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. కాన్పు వార్డును పరిశీలించి కాన్పు కొరకు వచ్చే ప్రతి గర్భిణీ స్త్రీ ని వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధముగా జాగ్రత్త వహించవలేనని మరియు మాతాశిశు సంరక్షణ చర్యలు తీసుకోవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. బాలింత స్త్రీ కి మరియు పుట్టిన బిడ్డకు అవసరమైన సంరక్షణ చర్యలు చేపట్టవలేనని మరియు వారికి జెఎస్ వై, ఏఎస్ఎస్ కె కార్యక్రమాల క్రింద రావలసిన రాయితీలు సరైన సమయములో అందించవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది. మందుల గది ని తనిఖీ చేసి అందులో రికార్డులను పరిశీలించడం జరిగినది మరియు ల్యాబ్ ను,వ్యాధినిరోధక టీకాల గదిని తనిఖీ చేయడమైనది. సర్వే కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు పరచవలేనని లేనిచో కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వైద్యాధికారులకు,సచివాలయ ఆరోగ్య కార్యకర్తలకు మరియు ఆశా కార్యకర్తలకు ఆదేశాలు జారీచేయడమైనది.

# సమీకృత వ్యవసాయం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని నికరాదాయం పెంచు కోవాలి





### - పొలం ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదును తప్పనిసరిగా చేయించుకోవాలి

### - జిల్లా వ్యవసాయ అధికారి మురలీకృష?

కొత్తపల్లి: పల్లె వెలుగు సమీక ృత వ్యవసాయం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గించుకొని నికరాదాయం పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మురళి క ృష? అన్నారు మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన మండల వ్యవసాయ అధికారి మహేష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి మురలీక ృష? మరియు సహజ సంచాలకులు ఆత్మకూర్ ఆంజనేయ పాల్గొనడం జరిగింది. ఈ సందరరేగా వారు రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పంటల యొక్క స్థితిగతులు, వాటి యొక్క ఖర్చు వివరాలు, దిగుబడి వివరాలను గురించి రైతులతో చర్చించడం జరిగింది. రైతులు ప్రతి సంవత్సరం ఒకే పంటను కాకుండా పంట మార్పిడి చేసుకోవాలని సూచించారు. అవసరమైన మేరకు మాత్రమే రసాయనిక ఎరువులను వాడాలని, రైతులకు సూచించారు. రైతులందరూ ప్రక ృతి వ్యవసాయం పై ద ృష్టి సారించాలని, ప్రక ృతి వ్యవసాయం ద్వారానే ఆహార కలుషితాలని నివారించుకోవచ్చుని, అలాగే పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని తెలిపారు రైతులందరూ వ్యవసాయ శాఖ వారి సూచనలు తీసుకుని పంటలపై అనవసర పెట్టుబడిని తగ్గించుకోవాలని తెలిపారు. పొలం ఉన్న ప్రతి రైతు విశిష్ట సంఖ్య ద్వారా మాత్రమే ప్రభుత్వం ద్వారా అమలయ్యే పథకాలకు అర్హులని తెలిపారు. కాబట్టి పొలం ఉన్న ప్రతి రైతు రైతుసేవ కేంద్రాన్ని సందర్శించి నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం క్షేత్ర సందర్శనలో కంది పంట యాజమాన్య పద్ధతులను వివరించారు. కార్యక్రమంలో మండల జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ పెద్దన్న, పశు వైద్యాధికారి డాక్టర్ భువనేశ్వరి, సహాయ సెరికల్చర్ అధికారి లింగమూర్తి, మండల నాయకులు శివారెడ్డి లింగస్వామి గౌడ్ వ్యవసాయ విస్తరణ అధికారి నాగశ్రీ మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది శివక ృష?, జహీద్, శేషు పాల్గొన్నారు



## చరిత్ర సృష్టించి నేటికి పదకొండేళ్లు: హరీశ్ రావు

చరిత్ర స ృష్టించి 11 ఏళ్లు అయిందని, సరిగ్గా 2014 ఫిబ్రవరి 18వ తేదీన లోక్ సభలో తెలంగాణ బిల్లుకు (ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ బిల్లు) ఆమోదం లభించిందని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉవ్వెత్తున ఉద్యమించిందని, 2014లో ఇదే రోజున నవచరిత్రకు పునాది పడిందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. కేసీఆర్ క ృషి, తెలంగాణ ప్రజల ఆకాంక్ష ఫలించింది ఈరోజే (2014 ఫిబ్రవరి 18) అన్నారు. కేసీఆర్ నేత ృత్వంలోని ప్రజా ఉద్యమం కారణంగా పదకొండేళ్ల క్రితం లోక్ సభలో తెలంగాణ బిల్లు పాసైందని గుర్తు చేసుకున్నారు. ఆ రోజు బిల్లు పాసైన తర్వాత కేసీఆర్ నేత ృత్వంలో జరిగిన సంబరాలకు సంబంధించిన ఫొటోను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.

# జిల్లాలో 20 సూత్రాల అమలు పటిష్టంగా నిర్వహించాలి




**జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి**

**జిల్లాలో 20 సూత్రాల అమలు కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ తో కలిసి అధికారులతో సమీక్ష**

**వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాలను అధిగమించాలి**

కడప చీఫ్, బ్యూరో ఫిబ్రవరి 18 : పల్లె వెలుగు వికసిత భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో భాగంగా.. జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమాలను అత్యంత పటిష్టంగా నిర్వహించాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో... జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు ఎమ్మెల్యేలు నంద్యాల వరదరాజుల రెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, సి. ఆదినారాయణ రెడ్డి లతో కలిసి జిల్లాలో 20 సూత్రాల కార్యక్రమం అమలుపై వివిధ శాఖల అధికారులతో.. 20 సూత్రాల కార్యక్రమ చైర్మన్ లంకా దినకర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలలో జిల్లాలో జరిగిన పురోగతిపై సమీక్షించడం జరిగిందన్నారు. ప్రధానంగా ఈ సమీక్షలో... వికసిత భారత్, స్వర్ణాంధ్ర ప్రదేశ్ 2047 లక్ష్య సాధనలో చేపడుతున్న కార్యక్రమాల అమలు తీరుపై సమీక్షించడం జరిగిందన్నారు. స్వర్ణాంధ్ర సాధనలో భాగంగా జిల్లాలో ప్రధానంగా చేపడుతున్న... 10 అంశాలైన 1. జీరో పావర్టీ, 2. ఎంప్లాయిమెంట్, 3. స్కిల్ & హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్, 4. వాటర్ సెక్యూరిటీ, 5. వ్యవసాయం - అధునాతన సాంకేతికత, 6. గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్, 7. కాస్ట్ ఆప్టిమైజేషన్, 8. ప్రొడక్ట్ పర్ఫెక్షన్, 9. స్వచ్ఛాంధ్ర, 10. డీప్ టెక్ - ఆల్ వాక్స్ ఆఫ్ లైఫ్.. అంశాలపై సమీక్షించడం జరిగిందన్నారు. అంతేకాకుండా... ఉపాధి హామీ, జల్ జీవన్ మిషన్, అమృత్ పథకం, పీఎం ఆవాస్ యోజన, టిడ్కో గృహాలు, పీఎం సూర్య ఘర్ పథకం, పీఎం కుసుమ్ వ్యవసాయానికి విద్యుత్ అందించే పథకం, అలాగే కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న యూరియా సబ్సిడీ అలాగే జాతీయ ఆహార భద్రత పథకం, గరీబ్ కళ్యాణ అన్న యోజన తదితర అంశాలపై చైర్మన్ సమగ్రంగా సమీక్షించారన్నారు.కాగా.. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యాన పంటల సాగుకు జిల్లాలో అపారమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో భాగంగా గత ఐదేళ్లలో చేపట్టిన పనులకు గాను.. సిమెంట్ కొనుగోలుపై పక్కాగా సోషల్ ఆడిట్ నిర్వహించాలని.. చైర్మన్ తెలిపారన్నారు. తాజాగా.. ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి సాధనలో భాగంగా.. ఆర్థిక పరిపుష్టి, నైపుణ్య అభివృద్ధి అనే అంశాల్లో.. ఫిబ్రవరి 2024 వరకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు గాను.. జిల్లాకు రూ. 3 కోట్ల నగదు పురస్కారాన్ని నీతి ఆయోగ్ ప్రకటించిందన్నారు. దేశవ్యాప్తంగా 112 ఆకాంక్షిత జిల్లాల్లోని 36 జిల్లాలకు ఈ అత్యుత్తమ పురస్కారాన్ని నీతి ఆయోగ్ ప్రకటించగా... అందులో వైఎస్ఆర్ జిల్లా కూడా ఒకటిగా పురస్కారాన్ని అందుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. గతంలో కూడా.. "జలశక్తి అభియాన్ - క్యాచ్ ది రైన్ : 2022" అమలులో భాగంగా.. జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల పురోగతి ఫలితంగా.. జిల్లాలో విస్తృతంగా వాన నీటిని ఒడిసి పట్టడం ద్వారా భూగర్భ జలాల శాతం ఆశించిన స్థాయికంటే అధిక అందుకోగలిగామన్నారు. జిల్లా అటవీశాఖ, నీటి యాజమాన్య సంస్థ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న టీమ్ వర్క్ సత్ఫలితాలను అందిస్తోందన్నారు. 2018లో "నీతి ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కొన్ని ఆకాంక్ష జిల్లాలను ఎంపిక చేసిందన్నారు. మన రాష్ట్రంలో వైఎస్ఆర్ జిల్లా, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఆయా జిల్లాల్లో సామాజిక స్థాయిని.. ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడం జరిగిందన్నారు. జలశక్తి అభియాన్ నిర్వహణలో 2020కి గాను.. జాతీయ స్థాయిలో మన జిల్లాకు ద్వితీయ దక్కిందని, అంతేకాకుండా.. 2018లో జాతీయ మొదటి వాటర్ అవార్డుల్లో మొదటి స్థానం దక్కగా, 2019లో కూడా.. సౌత్ జోన్ విభాగంలో మొదటి స్థానం దక్కిందని గుర్తు చేశారు. అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం జిల్లా స్థాయిలో సబ్ కమిటీల పర్యవేక్షణ సాగుతోందన్నారు. ఆకాంక్ష జిల్లా ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.. సాధించేందుకు నిరంతరం జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో కృషి చేస్తోందని వివరించారు. అన్ని అంశాల్లో కూడా.. జాతీయ స్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో ముందుకు సాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రభుత్వ, రాష్ట్ర పథకాలను సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల సామాజిక-ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా వినూత్న వ్యూహాలతో చురుకైన పాలన సాగించడం వల్ల నిర్ణీత కాలంలోనే ఆకాంక్షిత జిల్లా లక్ష్య సాధన మరింత సులువుగా మారనుందన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యవసాయ పంటలకు విపరీతమైన పురుగుల మందులు వాడుతున్నారని.. ఆహారం విషపూరితం కాకుండా.. 20 సూత్రాల అమలులో నూతన విధానాలను అమలు చేయాలని కోరారు. అలాగే.. టిడ్కో గృహ సముదాయాలను... కొందరు కూలదోసి.. అందుకు సంబంధించిన సిమెంట్ స్టాకును కూడా దోచుకొన్నారని దానిపై విచారణ చేపట్టాలన్నారు.మైదుకూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంక్రీట్ రోడ్ల అద్వాన్నంగా తయారయ్యాయని... మరమ్మతులు చేపట్టాలని కోరారు. అధికారులు.. ప్రజాప్రతినిధుల ఫోన్ కాల్స్ కు వెంటనే స్పందిస్తే.. ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం తోపాటు.. ప్రభుత్వానికి మంచి పేరు కూడా వస్తుందన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జిల్లా ఆర్థిక అభివృద్ధిలో పరిశ్రమలు, పర్యాటకం ప్రధాన భూమిక పోషించనున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు, సహాయ సహకారాలను అందిపుచ్చుకుని అధికారులు చక్కటి ప్రణాళికలతో ముందుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# తిమ్మనపల్లిలో రైతు సదస్సులు

## రైతులకు రాబడి పెంచడమే లక్ష్యం

## రైతన్నలు సూక్ష్మ పోషకాలలోపాలను గుర్తించాలి




సిరివెళ్ల పల్లె వెలుగు : రైతులకు రాబడి పెంచడమే లక్ష్యంగా వినూత్న ఆగ్రో టెక్ ఎల్ ఎల్ పి సంస్థ లక్ష్యమని, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్న రైతన్నలకు అధిక దిగుబడులు అందించేందుకే రైతు సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని వినూత్నఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి మార్కెటింగ్ డెవలప్మెంట్ ప్రతినిధి బిల్లా రాజేష్ యాదవ్, ఏ ఎస్ . వినీత్ లు అన్నారు. మంగళవారం సంధ్యాల జిల్లా వెలుగోడు మండలం తిరుమల గ్రామంలో తిమ్మన పల్లె గ్రామంలో రైతన్నలకు వినూత్న ఆగ్రోటెక్ ఎల్ ఎల్ పి సంస్థ ఆధ్వర్యంలో రైతు సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ క్షేత్రంలో వచ్చే తెగుళ్లు వాటి నివారణ చర్యలపై, సేంద్రియ ఎరువుల వాడటం వల్ల వచ్చే అధిక లాభాలపై రైతన్నలకు అవగాహన కల్పించారు. రైతులు తాము సాగు చేస్తున్న పంటలో సూక్ష్మ పోషకాల లోపాలను గుర్తించాలన్నారు. అధిక కాంప్లెక్స్ ఎరువులను తగ్గించి సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాలని, భూమిలో సూక్ష్మ జీవుల వృద్ధిరేటు పెరిగేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు. సేంద్రియ ఎరువులతోనే తక్కువ పెట్టుబడితో పంటల సాగు ను చేపట్టి అధిక దిగుబడులు సాధించేలా రైతులను తీర్చిదిద్దడమే తమ లక్ష్యం అన్నారు. అనంతరం రైతులతో కలిసి సేంద్రియ ఎరువుల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. రైతులకు పంటల సాగులో చేపట్టాల్సిన సస్యరక్షణ పద్ధతులు ప్రస్తుత దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారి రైతులకు అందించే సేంద్రియ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్, టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృథ్వీరాజ్, తిరంగా, నైట్రో, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్య, వాల్ యు ప్యాక్, ట్రిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రినువేటర్, "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సంగాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తున్నారు. పలు గ్రామాల్లో సేంద్రియ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు" కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కుప్పం అభివృద్ధి పై ముఖ్యమంత్రి దృష్టి



కుప్పం పల్లె వెలుగు ఫిబ్రవరి 18 : కుప్పం మున్సిపాలిటీని రాష్ట్రానికే మోడల్ మున్సిపాలిటీగా అభివృద్ధి చేసేందుకు కోట్లది రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం ఓ సమావేశంలో పేర్కొన్నారు. మరో పది రోజుల్లో కుప్పం మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగనున్నాయని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు. కుప్పం మున్సిపాలిటీ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి జిల్లా సముద్ర తీర ప్రాంతంలో తాబేళ్ల రక్షణకు ప్రత్యేక చర్యలు








**అటవీ శాఖ ఆధ్వర్యంలో తాబేళ్ల గుడ్లు సంరక్షణకు ప్రత్యేక హేచరీస్ ఏర్పాటు..**

**గత నెల రోజులుగా 41 ఆలివ్ రెడ్లీ సముద్ర తాబేళ్లు పెట్టిన సుమారు 4,440 గుడ్లు హేచరీస్ ఏర్పాటుతో సంరక్షణ..**

**రానున్న రెండు నెలల్లో మరో 25 వేలు గుడ్లు పెట్టే అవకాశం...**

**సముద్ర తీర ప్రాంత సంరక్షణకు మడ అడవుల పెంపకానికి అత్యంత ప్రాధాన్యత నివ్వాలి..**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

నరసాపురం చీఫ్ బ్యూరో (చినమైనవానిలంక/ రాజుల లంక) : ఫిబ్రవరి 18, పల్లె వెలుగు సముద్ర పర్యావరణ సమతుల్యతను పరిరక్షించేందుకు తాబేళ్ల సంరక్షణకు ప్రత్యేక పరిరక్షణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. మంగళవారం నరసాపురం మండలం సముద్ర తీర ప్రాంతం చినమైనవానిలంక గ్రామంలో తాబేళ్లగుడ్లు సంరక్షణకు అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గుడ్ల సేకరణ - సంరక్షణ - పునరుత్పత్తి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా పరిశీలించారు. అటవీశాఖ అధికారులను గుడ్ల సంరక్షణకు చేపట్టిన ప్రత్యేక చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ సముద్ర వాతావరణ సమతుల్యత దెబ్బ తినకుండా సముద్ర జీవులను రక్షించాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. గత మాసంలో పెద్ద ఎత్తున తాబేళ్లు చనిపోయి పెదమైనవానిలంక, చినమైనవానిలంక సముద్ర తీర ప్రాంతానికి కొట్టుకుని రావడం చాలా బాధ కలిగించిందన్నారు. ఈ విషయమైన సంబంధిత అధికారులతో సమావేశమై తాబేళ్ల సంరక్షణకు తీసుకోవలసిన చర్యలపై సమీక్షించడంతోపాటు, తాబేళ్ళు చనిపోవడానికి గల కారణాలను విశ్లేషించేందుకు పోస్టుమార్టం కూడా చేయించడం జరిగిందని, నివేదిక అందాల్సి ఉంటుందన్నారు. తదుపరి చర్యల్లో భాగంగా అటవీశాఖ పర్యవేక్షణలో తాబేళ్లు వచ్చి గుడ్లు పెట్టే ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. ఒక్కొక్క తాబేలు సుమారు 60 నుండి 150 గుడ్లు పెడుతుందని, కుక్కలు, ఇతర జంతువులు, ఆకతాయిలు నుండి గుడ్లను సంరక్షించేందుకు ప్రత్యేక సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ నుండి ఏప్రిల్ వరకు తాబేళ్లు గుడ్లు పెట్టే సమయం అని, ఏప్రిల్ అనంతరం గుడ్లు పిల్లలు బయటకు వస్తాయన్నారు. రెండు నెలల కాలంలో ఇంకో 25 వేలు గుడ్లు పెట్టే అవకాశం ఉందని, పిల్లలు బయటకు వచ్చిన తర్వాత తిరిగి సముద్రంలో విడిచేందుకు స్కూల్ విద్యార్థులను, స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రజలను ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తామన్నారు. తద్వారా విద్యార్థులలో సముద్ర జీవుల పట్ల అవగాహన కల్పించేందుకు తోడ్పడుతుందన్నారు. వచ్చే సంవత్సరంలో ఒక లక్ష గుడ్లు పిల్లలుగా ఎదిగేందుకు రక్షణ చర్యలు చెప్పటనున్నట్లు తెలిపారు. సముద్రం అంచున కట్టిన వలలను అక్టోబర్ నుండి ఏప్రిల్ మధ్య కాలంలో మత్స్యకారులు తొలగించాలని, తద్వారా తాబేళ్ళు సముద్రం ఒడ్డుకు వచ్చి గుడ్లు పెట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. మానవ మనుగడకు సముద్ర వాతావరణం సమతుల్యత దెబ్బ తినకుండా చూసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సముద్రతీర ప్రాంతం కోతకు గురికాకుండా విరివిగా మడ అడవులను పెరగనివ్వాలని... జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చినమైనవానిలంక తాబేళ్ళ గుడ్లు సంరక్షణ కేంద్రాన్ని పరిశీలించిన అనంతరం దర్భరేవు, రాజులపాలెం ప్రాంతాల్లోని మడ అడవులను బోటులో వెళ్ళి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మడ అడవులను పెరగనివ్వాలని, వాటిని ఆక్రమంగా నరికితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సముద్ర తీర ప్రాంతం కోతకు గురికాకుండా రక్షణగా నిలుస్తున్నాయన్నారు. ఇప్పటికే చినమైనవారి లంక, పెదమైనవానిలంక ప్రాంతాల్లో సముద్రం చాలా ముందుకు చొచ్చుకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ దత్తత గ్రామమైన పెద్దమైనవానిలంకలో ఒక కిలోమీటర్ మేర రక్షణ గోడను రూ.35 కోట్ల వ్యయంతో నిర్మించడానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిధులను కేటాయించడం జరిగిందన్నారు. ఈ పనులను ఎలైట్ కంపెనీ త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. వాస్తవంగా ఏడు కిలోమీటర్ల మేర రక్షణ గోడ నిర్మించాల్సి ఉందని, ప్రస్తుతం ప్రయోగాత్మకంగా ఒక కిలోమీటర్ మాత్రమే రక్షణ గోడను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. స్థానిక రైతులతో తాబేళ్ళ సంరక్షణ, మడ అడవులు పరిరక్షణపై జిల్లా కలెక్టర్ మాట్లాడి, తగు సూచనలు చేశారు. మడ అడవులు లేకపోవడం వల్లే తీర ప్రాంతం పెద్ద ఎత్తున కోతకుగురి అవుతున్నదనే విషయం తెలిసిందేనని, దీనివలన ముఖ్యంగా నష్టపోయేది తీర ప్రాంత ప్రజలేనన్నారు. ఈ విషయాన్ని గుర్తించి వాటి సంరక్షణ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని కోరారు. తొలుత చిన్న మైనవానిలంక వెళ్లే మార్గమధ్యంలో నల్లికట్ వంతెనను ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు. వంతెన మరమ్మతులకు రూ.20 లక్షల రూపాయలు మంజూరయ్యాయని, వెంటనే పనులు ప్రారంభించి వంతెన పటిష్టతకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖ అధికారి ఆశ కిరణ్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డీఎస్పీ డాక్టర్ శ్రీ వేద, తాహసిల్దార్ రాజారాజేశ్వరి, సర్పంచ్ బదుగు ఏసుబాబు,, డివిజినల్ పిఆర్ ఏఈ, ఎక్సైజ్, పోలీస్, రెవిన్యూ, మైరైన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అడవిలోకి చొరబడుతున్న వ్యక్తి అరెస్ట్

## 27 ఎర్రచందనం దుంగలు స్వాధీనం





కడప చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18పల్లె వెలుగు కడప జిల్లా ఒద్దిమడుగు అటవీ ప్రాంతంలో రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ దాడులు కడప జిల్లా ఒద్దిమడుగు అటవీ ప్రాంతంలో చొరబడుతున్న కొందరు వ్యక్తులను అడ్డుకున్న రెడ్ శాండర్స్ టాస్క్ ఫోర్స్ ఒక వ్యక్తిని అరెస్ట్ చేసి, 27 ఎర్రచందనం దుంగలతో ఒక మోటారు సైకిల్ ను స్వాధీనం చేసుకుంది. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్ సుబ్బారాయుడు సూచనలు మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ ఐ (ఆపరేషన్స్) చిరంజీవి కి చెందిన ఆర్ ఎస్ ఐ మురళీధర్ టీమ్, కడప జిల్లా ఒద్దిమడుగు అటవీ ప్రాంతంలో స్థానిక అటవీ శాఖ అధికారులు పి. ఇందిర, జి. కిషోర్ కుమార్ లతో కలిసి కూంబింగ్ చేపట్టారు. వీరు ఒద్దిమడుగు వైపు గల ఎర్రచందనం ఎంట్రీ, ఎగ్జిట్, డంపింగ్, లోడింగ్ పాయింట్లను తనిఖీ చేసుకొంటూ వెళ్ళుచుండగా. భాకరాపేట ఫారెస్ట్ సెక్షన్ పరిధి లో జామాయిల్ ప్లాంటేషన్ వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందన మొద్దులను మోసుకుని వెళుతూ కనిపించారు. వీరిని టాస్క్ ఫోర్స్ టీమ్ చుట్టుముట్టే ప్రయత్నం చేయగా వారు పారి పోయారు. వారిని వెంబడించిన టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఒకరిని అరెస్ట్ చేశారు. ఆ ప్రాంతంలో 27 ఎర్రచందనం దుంగలు, మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. పారిపోయిన వారికోసం గాలింపు చర్యలు చేపట్టారు. పట్టుబడిన వ్యక్తిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. ఈ కేసును ఎస్ ఐ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బీసీలకు వెన్నుదన్నుగా ఆదరణ 3.0 పథకం

**బీసీల్లో వెలుగులు నింపేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు కృషి....**

**జిల్లా టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు**

కర్నూలు పల్లె వెలుగు .. బీసీ లకు వెన్నుదన్నుగా ఆదరణ 3.0 పథకం ప్రవేశపెట్టడం జరిగింది. బీసీల్లో వెలుగులు నింపేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల ప్రకటన వారికి తెలియజేయడం జరిగినది. ఇటీవల రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ తో పాటు సంబంధిత అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలని నిర్ణయం తీసుకున్నారు, ఇందుకు కూటమి ప్రభుత్వానికి బీసీ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేయుచున్నారు, కూటమి పాలనలో బీసీలందరూ సంతోషంగా ఉన్నారు, కుల వృత్తులు చేసుకునే బీసీ సోదరులకు ఉండే పథకమే ఆదరణ పథకం. ఆదరణ పథకాన్ని మొట్టమొదటిసారిగా చంద్రబాబు ప్రవేశ పెట్టారు, బీసీలకు ఆధునిక పనిముట్లు ఇస్తే వారి నైపుణ్యముతో ఇంకా బాగా అభివృద్ధి చెందుతారన్నది ఆయన ఆశయం. బీసీలను ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లాలని ఆలోచన, రాష్ట్రంలో ఆదరణ 2 పథకం చంద్రబాబు ప్రవేశపెట్టారు.2014-2019 మధ్యన 135 కులాలకు 964 కోట్ల రూపాయలు తో 4 లక్షల మందికి 90 శాతం సబ్సిడీతో ఆనాడు పథకం తెచ్చారు. కుల వృత్తులను బట్టి 10 వేలు, 20 వేలు, 30 వేలు ఖరీదు చేసే ఆధునిక పనిముట్లను అందజేయడం జరిగినది, కమ్మరి కుమ్మరి, వడ్రంగి, గొర్రెల కాపరులకు, కల్లుగీత కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులు, నాయి బ్రాహ్మణులు, వడ్డెరలు, రజకులు చేనేత కార్మికులు, టైలరింగ్, పాల వ్యాపారం,ఎలక్ట్రీషన్స్ ఇంకా కొన్ని లక్షల మందికి తోడ్పాటు ఇవ్వాలని గుర్తు చేస్తున్నాం, బీసీల బాంధవుడు చంద్రబాబునాయుడు 80 వేల మంది బీసీ మహిళలకు శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లు అందజేయాలని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచన చేయుచున్నారు




# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ





ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 18 పల్లె వెలుగు సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు పెన్నిధని వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చాగలమర్రి మండలం మద్దూరు గ్రామానికి చెందిన మాదం లక్ష్మీదేవికి 60,000 వేల రూపాయలు జంబులదిన్నె గ్రామానికి చెందిన సుబ్బమ్మకు 45000 వేల రూపాయలు చెక్కు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే భూమా అఖిల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు తీసుకున్న బాధ్యత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియకు సీఎం చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రంలో అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకుని వెళ్తున్నాం







**యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలి**

**రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి**

**పత్తికొండ పల్లె వెలుగు** ... రాష్ట్రంలో అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకుని వెళు_తున్నామని రోడ్లు భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు..మంగళవారం పత్తికొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్ ఆవరణం నందు శ్రీ శ్రీ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి తిరుణాల సందర్భేగా పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి -20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భేగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమిస్తూ అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమపాలనలో ముందుకు తీసుకొని వెళ్లాలనే ఆలోచనతో అటు పోలవరం ఇటు అమరావతి మౌలిక సదుపాయాలకు సంబంధించిన రోడ్ల మరమ్మతుల పనులు అన్నిటిలోనూ అభివృద్ధి పనులను పరుగులు పెట్టిస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రభుత్వమన్నారు...యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని మంత్రి పేర్కొన్నారు... యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు గాను పత్తికొండ ఎమ్మెల్యే గారు గత 18 రోజులుగా నిర్వహిస్తున్న పత్తికొండ ప్రీమియర్ లీగ్ కార్యక్రమాలు అభినందనీయమన్నారు... రాష్ట్ర స్థాయిలో జరగాల్సిన కార్యక్రమాలను నియోజకవర్గ స్థాయిలో నిర్వహించడం అభినందనీయమని మంత్రి పత్తికొండ ఎమ్మెల్యేను అభినందించారు.. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ఏమి చేయలేదన్నారు.. మన ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అటు సంక్షేమంతో పాటు ఇటు అభివృద్ధి పనులు కూడా పరుగులు పెట్టిస్తున్నామన్నారు... 2014 - 2019 సంవత్సరాల మధ్య కాలంలో క్రీడలకు సంబంధించిన స్టేడియం లను ఏర్పాటు చేసామన్నారు.. ఇప్పుడు మరి మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు కొన్ని స్టేడియంలు నిర్మిస్తున్నామన్నారు... పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనడం వల్ల వారిలో ఉండే ప్రతిభ బయటికి వస్తుంద న్నారు....రానున్న రోజుల్లో ఇంకా పెద్ద స్థాయిలో ఇటువంటి ఆటల కార్యక్రమాలను నిర్వహించే విధంగా చర్యలు చేపడతా మన్నారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయ ణ రావు మాట్లాడుతూ యువకులలో, విద్యార్థులలో క్రీడా సూార్తేని ప్రోత్సహించే విధంగా సౌత్ ఇండియా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందించాల్సిన విషయం అన్నారు.. ఈ అంశాన్ని ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యే సూార్తేగా తీసుకొని వారి వారి నియోజకవర్గాలలో ఈ విధమైన ఆటల పోటీలు నిర్వహించాలని తద్వారా విద్యార్థులలో, యువకులలో క్రీడా సూార్తే ప్రోత్సహించిన వాలవుతారన్నారు.. వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ బొజ్జమ్మ మాట్లాడుతూ ఇంత పెద్ద స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పత్తికొండ ఎమ్మెల్యే గారిని అభినందించాలన్నారు... ఇటువంటి కార్యక్రమాలు క్రీడాకా రులకు ప్రోత్సాహకరంగా ఉంటుందన్నారు.. విద్యార్థులు, యువకులు అందరూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో ఉండే ప్రతిభ బయటకు వస్తుందన్నారు... పిల్లలకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు...క్రీడలు ఆడడం ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఫ్రెష్ మైండ్ తో చదువుకోవడానికి లేదంటే ఇతర పనులు చేసుకునేందుకు విద్యార్థులకు క్రీడలు చాలా ఉపయోగపడుతాయన్నారు. తొలుత పత్తికొండ ప్రీమియర్ లీగ్ సౌత్ ఇండియా లెవల్ టి -20 క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ (బళ్ళారిపత్తికొండ) టాస్ వేసి మంత్రి, పత్తికొండ శాసనసభ్యులు, ఎస్పీ ప్రారంభించారు... కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, మాజీ మంత్రి కె.యి కృష్ణ? మూర్తి , జిల్లా నాయకులు తిక్కారెడ్డి, మంత్రాలయం ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# ఆస్పరి పోలీసు స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



**ఆస్పరి పల్లె వెలుగు ..** ఆస్పరి పోలీసు స్టేషన్ ను కర్నూల్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు అధికారులకు, పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తగిన సూచనలు, సలహాలు చేశారు. పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నేను సైబర్ స్మార్ట్ అనే అవగాహన కార్యక్రమంతో ప్రజలకు , విద్యార్దులకు అవగాహన కల్పించి సైబర్ నేరాల బారిన పడకుండా చేయాలని ఆదేశించారు.వివిధ కేసులలో పట్టు బడిన వాహనాలను డిస్పోజబుల్ చేయాలన్నారు. యు ఐ కేసులు తగ్గించాలన్నారు. రాత్రి గస్తీ బాగా పెంచాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ , ఒపెన్ డ్రింకింగ్ తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్ ఆశ్రయించే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పరి సిఐ డి. మస్తాన్ వలి , ఆస్పరి ఎస్సై నరసింహులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# 23 న మాలల మహా సింహ గర్జన

**మాలలో మహా సింహ గర్జన సభకు విచ్చేయనున్న మాల బంధువులు అందరికీ, నాయకులకు స్వాగతం**

**బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనలో మేము సైతం చరిత్రత్మక కలయిక**



**డోన్ పల్లె వెలుగు ఫిబ్రవరి 18** ఛలో కర్నూల్ 23 న మాలలు మహా యుద్ధ గర్జన సభ ను విజయవంతం చేయాలని డోన్ మండలం ఎర్రగుంట్ల గ్రామం నందు మంగళవారం ఫోస్టర్లను విడుదల చేసిన డోన్ మాల మహానాడు నాయకులు డోన్ నియోజకవర్గం కన్వీనర్ సీనియర్ న్యాయవాది కురిమెట్ల నారాయణ, మండల అధ్యక్షుడు సట్టి రాజశేఖర్, టౌన్ అధ్యక్షులు నాగేంద్ర,ఈ కార్యక్రమంలో మాల మహనాయుడు నాయకులు గంజాయి రంగస్వామి, జి వెంకట రాముడు, జి . పెద్ద వెంకట రాముడు, బొందేలా పెద్ద మద్దిలేటి, బి మధుసూదన్, జి చింతలైయ్య, జి ఓబులేషు, జి నడిపి రంగస్వామి, జి రాజేష్, తదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ కేసులు ఎక్కువగా వస్తున్న ఆ ప్రాంతాల గుర్తించండి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతి కళ**

**కర్నూలు పల్లె వెలుగు** .కర్నూలు వైద్య కళాశాల మెడికల్ ఎడ్యుకేషన్ యూనిట్ నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతి కళ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు మలేరియా డెంగు చికెన్ గునియా మొదలగు కీటక జనిత వ్యాధులపై పునః చరణ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యం మరియు ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ మన జిల్లా నందు పట్టణ ఆరోగ్య కేంద్రాల నందు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డెంగ్యూ కేసులు ఎక్కువగా వస్తున్నవని ఆ ప్రాంతాల ప్రజలలో అవగాహన కార్యక్రమాలు మరియు ఆరోగ్య విద్య బోధన చేయాలని వారి చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని కీటక జనిత వ్యాధు లు ప్రబలకుండా చూసుకోవాలని మరియు దోమలు నివసించు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు కీటకాల వలన అరికట్టాలని వైద్యులు విద్యాబోధన వారి సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు మరియు ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఇవ్వడానికి డాక్టర్ బ్లేస్సి మోహన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కర్నూలు మెడికల్ కాలేజీ నుంచి వచ్చి మలేరియా గురించి విపులంగా వివరించారు మరియు డాక్టర్ డి శ్రీనివాసులు అసిస్టెంట్ ప్రొఫెసర్ కర్నూలు మెడికల్ కాలేజీ వారు డింగు గురించి పిపిటి ద్వారా విపులంగా




వివరించినారు ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి నూకరాజు డెమో శ్రీనివాసులు ఆరోగ్య విద్యా బోధకురాలు పద్మావతి ఏ ఎం ఓ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# హంద్రీనీవా కాలువ పనులు ప్రారంభం



**కుప్పం పల్లె వెలుగు ఫిబ్రవరి 18 :** చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం వర్ది కుప్పం, రాజుపేట వద్ద హంద్రీనీవా కాలువ పనులు జరుగుతున్నాయి. అప్పటి టిడిపి ప్రభుత్వ హయాంలో 2014వ సంవత్సరంలో హంద్రీనీవా కుప్పం కెనాల్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. కుప్పం నియోజకవర్గంలో 8 మండలాల్లో 110 చెరువులకు నీరు చేరే విధంగా 6300 ఎకరాల ఆయకట్టు సస్యశ్యామలంగా ఉండేందుకు 123 కిలోమీటర్ల మేర కాలువ ఏర్పాటుకు అప్పటి టిడిపి ప్రభుత్వం రూ . 575 కోట్లు మంజూరు చేసింది. హంద్రీనీవా జలల కోసం ఎదురుచూస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల నిరీక్షణకు తెరపడే రోజు దగ్గరలోనే ఉన్నట్టు కనిపిస్తుంది.

# పోలీసుస్టేషన్లు, జైళ్లలో సీసీ ఫుటేజ్ లపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు

**సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల,,**

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 18** రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు సంబంధించి గతంలో దాఖలైన పిటిషన్‌పై సోమవారం హైకోర్టులో విచారణలో భాగంగా గౌరవ ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. రాష్ట్రంలోని పోలీస్‌స్టేషన్లు, జైళ్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎన్ని పని చేస్తున్నాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పని చేయని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయడం కానీ, వాటికి మరమ్మతులు చేయడానికి ఏమి చర్యలు తీసుకున్నారని మరియు అదే విధంగా గౌరవ సుప్రీమ్ కోర్టు ధర్మాసనం ఆదేశాలానుసారం ఆంధ్ర ప్రదేశ్ లో ఉన్న పోలీస్ స్టేషన్లు, జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు చేశారా? అని ప్రభుత్వాన్ని సూటిగా నిలదీసింది. అలాగే పోలీస్టేషన్లలో ఆ ప్రాంగణమంతా కనిపించేలా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారా? లేదా? అని ప్రశ్నించింది. ఈ అంశాలను పరిశీలించి రాష్ట్ర స్థాయిలో ఐటీ విభాగాన్ని చూసే ఉన్నతాధికారికి నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఏపీ హైకోర్టు ఆదేశించింది.రాష్ట్రవ్యాప్తంగా1,392 పోలీస్ స్టేషన్లు ఉండగా వాటిలో 1001 స్టేషన్లలో మాత్రమే సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని గౌరవ హై కోర్టు జస్టిస్ కే రఘునందన్ రావు మరియు జస్టిస్ కే మహేశ్వర రావు గార్లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఆరా తీసింది . అదే విధంగా రాష్ట్రంలోని 81 జైళ్లలో 1,226 కెమెరాలు ఏర్పాటు చేయగా,వాటిలో 785 మాత్రమే పని చేస్తున్నాయన్న పిటిషనర్ వాదనలకు పూర్తి వివరాలతో కూడిన అఫిడవిట్ సమర్పించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించింది . అయితే సుప్రీంకోర్టు మార్గదర్శకాల అనుసరించి, కనీసం 12 నెలల పాటు సీసీ ఫుటేజ్ భద్రపరచాలని చెప్పింది. ఫుటేజ్ బ్యాకప్ కోసం జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఏదైనా వ్యవస్థ ఏర్పాటు చేశారా? అనేదాని పై వివరాలను అఫిడవిట్లో చెప్పాలని న్యాయస్థానం ఆదేశించింది మరియు ఈ కేసు తదుపరి విచారణకు మార్చి 10 వ తేదీకి వాయిదా పడిందని సుప్రీమ్ కోర్ట్ అడ్వకేట్ కాకర్ల చంద్ర శేఖర్ తెలిపారు.



# ప్రజా సమస్యల పై పోరాట కమిటీ కార్యవర్గ సభ్యుల ఎన్నిక



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . పల్లె వెలుగు** ):నంద్యాల పట్టణము లోని నంద్యాల ప్రజా సంఘాల ప్రతినిధులతో జరిగిన సమావేశంలో నంద్యాల జిల్లా నందు అనేక సామాజిక సమస్యలు ఉన్నాయి ,ఆ సమస్యల భాదితులు ఎక్కడికి వెళ్ళాలో,ఎవరిని సంప్రదిస్తే తమ సమస్య పరిష్కారం లభిస్తుందో తెలియక చాల మంది భాదితులు ఇబ్బంది పడుతున్నా విషయాన్ని గుర్తించి నంద్యాల లో ఉన్న వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు ప్రజా సమస్యల పై పోరాట కమిటీ అనే ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా ,ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకోవడం జరిగింది. ఈ కమిటీ అన్ని రాజకీయ పార్టీలకు అతీతంగా,కుల మతాలకు అతీతంగా పని చేయాలని నిర?యించుకోవడం జరిగింది అని తెలిపారు.వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా 1 ఆకుమాళ్ల రహీమ్ ,( అల్ మద దు ఫౌండేషన్ చైర్మన్). 2. రఫీ ,(పి డి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు,3. గౌరవ అధ్యక్షులు గా మన్నెం జానయ్య(క్రిస్టియన్ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి). 4.గౌరవ సలహా దారుడు గా అడ్వకేట్ షేక్. రియాజ్ , (డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు )5 అధ్యక్షులు గా సయ్యద్ మహబూబ్ భాష (జానొ జాగో జాతీయ కార్యదర్శి). 6.ప్రధాన కార్యదర్శి గా శివ రామి రెడ్డి ( సాంస ృతిక విభాగం కన్వీనర్),7 .ఉపాధ్యక్షులుగా అర్షద్ (విజిటబుల్ మార్కెట్ ప్రెసిడెంట్),యేసు దాసు,( క్రిస్టియన్ జేఏసీ సభ్యులు),సత్య నారాయణ ( చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు). 8 సహాయ కార్యదర్శులు గా వాహిదా,, అల్తఫ్, దారం మధు బాబు. 9.కోశాధికారిగా మొహమ్మద్ అయ్యూబ్ హుస్సేన్,ఈ కమిటీ నీ భవిష్యత్తులో కలిసి పని చేయడానికి ముందుకు వచ్చే ప్రజా సంఘాల నాయకులు కు ,అన్ని కుల సంఘాల నాయకులు కలుపుకొని విస్తరించడం జరుగుతుంది. ఉత్సాహం ఉన్న ఎవరైనా మా సంఘంలో కలిసి పనిచేయడానికి వస్తే ఆహ్వానిస్తామని కమిటీ పెద్దలు తెలిపారు. ఇందులో భాగంగా కార్యాచరణలో మొదటగా ఉర్దూ జూనియర్ కళాశాలకు భాలాజీ కాంప్లెక్స్ లో ఉన్న వక్ఫ్ బోర్డు ఆస్తుల బిల్డింగ్ లో (మాజీ ఇక్రా స్కూల్ ) నందు ఏర్పాటు చేయడం కొరకు. రెండవ అంశం గా క్రిస్టియన్ మైనార్టీ లకు స్మశాన స్థలం కేటాయింపు కొరకు,మూడవ అంశం గా సిద్దేశ్వరం అలుగు నిర్మాణం చేయాలని పోరాటం చేయాలని ప్రస్తుతం ఈ మూడు అంశాల పైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

# జ్ఞాన జ్యోతి( ఎఫ్. యల్. యన్)శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**మండల విద్యాధికారి, వెంకటేష్ నాయక్**



**ప్యాపిలి, ఫిబ్రవరి 18.పల్లె వెలుగు** : స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సరళ అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జ్ఞానజ్యోతి (ఎఫ్.ఎల్.యన్) పేరుతో మండలంలోని అందరు అంగన్వాడి టీచర్లకు శిక్షణా కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని మండల విద్యాధికారి వెంకటేష్ నాయక్ తెలిపారు. ప్రాథమిక స్థాయిలో భాష నైపుణ్యాలు మరియు గణితంలో పునాది అభ్యసన సామర్థ్యాలను ఎలా సాధించాలో అంగన్వాడీ టీచర్లకు ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వబడుతుంది. 3-6 సంవత్సరాల పిల్లలకు కృత్యాధార పద్ధతిలో బోధించడం వల్ల పిల్లల్లో శారీరకఅభివృద్ధి, సామాజిక భావోద్వేగ అభివృద్ధి,భాషాభివృద్ధి, మేదోభివృద్ధి, సౌ%శీ%దర్యాత్మక సాంస్కృతిక అభివృద్ధి జరిగి విద్యార్థులలో సంపూర? మూర్తిమత్వం వృద్ధి చెంది 1వ తరగతికి సంసిద్దులుగా తయారు చేయడం ముఖ్య ఉద్దేశ్యం గా జరిగే ఈ శిక్షణలో అంగన్వాడీ కార్యకర్తలకు బోధనలలో నూతన బోధనా పద్ధతుల పై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణలో డీఆర్పీలుగా చిన్నపరెడ్డి,నరసింహారెడ్డి,మల్లేష్ లు మరియు అంగన్ వాడీ సూపర్ వైజర్ లుగా శకుంతల మరియు దేవకృప లు వ్యవహరిస్తున్నారని యం ఈ ఓ తెలిపారు.మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.

# ప్రజాశక్తి విలేఖరిపై దాడి చేసిన టిడిపి నాయకుడుని వెంటనే అరెస్ట్ చేయాలి.

**-దాడిని ఖండించిన విలేఖర్ల సంఘం బేతంచెర్ల.**




**బేతంచెర్ల ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** సమాజానికి సేవ చేస్తున్న పార్వతీపురం మన్యం జిల్లా ముక్క మండలం ప్రజాశక్తి విలేఖరి రామారావుపై,దౌర్జన్యం చేసి,దాడికి పాల్పడి, చంపుతానని బెదిరించిన, స్థానిక టిడిపి నాయకుడు వేణుగోపాల్ నాయుడు ను వెంటనే అరెస్టుచేసి,తగు చర్యలు తీసుకొని చట్ట ప్రకారం శిక్షించ వలయునని మంగళవారం నాడు విలేఖర్ల సంఘం ఆధ్వర్యంలో బేతంచెర్ల మండల డిప్యూటి తహసీల్దార్ మహేశ్వర రెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విలేఖర్లు జి.వేణుగోపాల్ ఎం.మద్దులేటీ స్వామి,ఇ.వెంకటేశ్వర గౌడ్, జె. మద్దులేటీ,బి.రాముడు,మర్రికుంట సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# 3 వేల 4వందల మంది రైతులకు విశిష్ట సంఖ్య (యూనిక్ ఐడి ) నమోదు

**-మండల వ్యవసాయ అధికారి జి. కిరణ్ కుమార్.**

**బేతంచెర్ల ఫిబ్రవరి 18 పల్లె వెలుగు .** బేతంచర్ల మండలం లో 3 వేల 4 వందల మంది రైతులకు గత వారం రోజుల నుండి విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి ) ఇప్పటివరకుఇవ్వడం జరిగిందని బేతంచెర్ల మండల వ్యవసాయ అదికారి జి కిరణ్ కుమార్ మంగళవారం తెలియ జేశారు బేతంచర్ల మండలం లో దాదాపు పన్నెండు వేల మంది రైతులు ఉన్నారు .ఈ నెల చివరి వరకు ఈ అవకాశం ఉన్నది.కావున రైతులు వెంటనే రైతు సేవ కేంద్రం కు వెళ్లి అగ్రికల్చర్ అసిస్టెంట్ ను సంప్రదించి వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరడమైనది.ఈరోజు ఎంబాయి గ్రామంలో సిరికల్చర్ అసిస్టెంట్ రాజేశ్వరి ,ఎఈవో ప్రజ్ఞ మరియు కొలుములపల్లి లోఎంపిఈవో తైషీన్ బేగం రైతులకు రిజిస్ట్రేషన్ చేశారు.



# గిరిజనులకు చెంచులకు గృహాలు నిర్మించి ఇవ్వడం మా బాధ్యత:







## గండ్లేరు జలాశయంలో చేప పిల్లలు విడుదల చేసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** లిరాష్ట్రంలో చెంచులు గిరిజనులు ఆర్థికంగా అభివ ృద్ధి సాధించేందుకు కూటమి ప్రభుత్వం క ృషి చేస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ స్పష్టం చేశారు .మంగళవారం ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తో పాటు డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ నవీన్ కుమార్ గండ్లేరు రిజర్వాయర్లో సమీక ృత గిరిజన అభివ ృద్ధి సంస్థ శ్రీశైలం వారి సహకారంతో చెంచు గిరిజన మత్స్యకారుల అభివ ృద్ధి కోసం ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆధ్వర్యంలో రెండు లక్షల చేప పిల్లలను రిజర్వాయర్లోకి వదిలారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు వైసిపి నాయకులు గిరిజనుల అభివ ృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు వారి జేబులు నింపుకోడానికే పని చేశారని మండిపడ్డారు ఏదైనా ప్రశ్నించిన వారిపై తప్పుడు కేసులు పెట్టించి ఇబ్బందులు పెట్టడం తప్ప ఏ రోజైనా చెంచుల గురించి ఆలోచించారా అని ఆమె ప్రశ్నించారు చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పుడు తాను టూరిజం మంత్రిగా చెంచులకు కావలసినటువంటి సదుపాయాలు అన్నింటిని ఇవ్వడం జరిగిందన్నారు మన ప్రభుత్వం రావడం కేంద్రంతో మాట్లాడి చెంచులకు సబ్సిడీ అలాగే చేతులు పట్టుకునే వారికి సబ్సిడీ ఇప్పించి వారు మార్కెటింగ్ చేసుకోవడానికి బైక్ రవాణా వంటి సదుపాయాలన్నీ మళ్లీ ఈ ప్రభుత్వంలో అందిస్తుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు చెంచులకు 40 శాతం సబ్సిడీ ఉన్న కూడా అది కూడా కట్టలేని ఉన్నవారు ఐ టి డి ఎ ముందుకు వచ్చి హరినాగరం చెంచులకు 41 మందికి లబ్ధిదారులకు 2 లక్షల రూపాయలతో 1,85,000 వేల చేప పిల్లలను రిజర్వాయర్లో వదలడం జరిగిందన్నారు రాబోయే రోజుల్లో కూడా గిరిజనులకు సంబంధించి కేంద్ర రాష్ట్రంతో సంబంధిత మంత్రులతో మాట్లాడి తమ బాధ్యతగా తీసుకొని గ ృహాలు నిర్మించడానికి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో అధికారులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, భూమా అభిమానులు పాల్గొన్నారు

# సెయింట్ లుక్స్ అంధుల విద్యార్థులకు అన్నదానం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . పల్లె వెలుగు** భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో సెయింట్ లుక్స్ అంధుల విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు దేవరగుట్టు మాబు బాష, సత్తిబాబు, మల్లికార్జున యాదవ్ , వీరికి నా హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమానికి దనాల గంగరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి నందుకు క ృతజ్ఞతలు తెలిపారు.భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు దనాల రవికాంత్ బాబు మాట్లాడుతూ ఈరోజు అంధుల విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాల సంతోషం గా ఉంది, దాతలు మనవత్వం తో ముందుకు వచ్చి మీ వంతు సహాయం అందిస్తే మరిన్ని సేవ కార్యక్రమాలు చేయడానికి భాను స్వచ్ఛంద సంస్థ ముందు ఉంటుంది అని చెప్పడం జరిగింది,ఈ కార్యక్రమానికి భాను సంస్థ సభ్యులు దనాల సుమ, దనాల అఖిల్ హేమంత్, రాముడు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటక కేంద్రం గండికోటను సందర్శించిన: రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్







**కడప (జమ్మలమడుగు) చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** ఒక్కరోజు జిల్లా పర్యటనలో భాగంగా.. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి లతో కలిసి గండికోట పర్యాటక కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్లి గండికోట పర్యాటక అభివ ృద్ధి ప్రణాళికలో భాగంగా.. అక్కడ చేపట్టాల్సిన నిర్మాణాలపై జిల్లా కలెక్టర్, సంబందిత అధికారులతో చర్చించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్లి పర్యాటక అభివ ృద్ధి ప్రణాళికలో భాగంగా.. మొదటగా... ఒబేరాయ్ స్టార్ హెూటల్ నిర్మించే ప్రాంతాన్ని, గండికోట రిజర్వాయర్ బ్యాక్ వాటర్, గార్జ్, గార్జ్ వ్యూ పాయింట్, అడ్వెంచర్ ప్రాంతంలో రోప్ వే నిర్మాణం చేపట్టే ప్రాంతం, గ్లాస్ బ్రిడ్జ్ నిర్మించనున్న ప్రాంతం, మాధవరాయస్వామి గుడి, గండికోట లోని దాన్యాగారం, సన్ సెట్ పాయింట్ తదితర ప్రాంతాలను సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్లిగండికోట పర్యాటక ప్రాంతాలను తిలకించి ఆనందం వ్యక్తం చేస్తూ.. ప్రపంచ స్థాయిలో ప్రఖ్యాత పర్యాటక కేంద్రంగా.. ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి.. ఇక్కడ వనరులు పుష్కలంగా ఉన్నాయని సంతోషం వ్యక్తం చేసిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ గండికోట పర్యాటక అభివ ృద్ధిలో భాగంగా.. చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే లాతీతో చర్చించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్ ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ తోపాటు పాల్గొన్న.. స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, టూరిజం అధికారి సురేష్ కుమార్ తదితరులు

# బాల్య సంరక్షణ విద్యపై శిక్షణాకార్యక్రమం



**కొత్తపల్లి:పల్లె వెలుగు** పవిత్ర ) బాల్య సంరక్షణ, విద్యపై అంగన్వాడీ టీచర్లుకు జ్ఞానజ్యోతి కార్యక్రమం ద్వారా 120 రోజుల సర్టిఫికెట్ కోర్సుపై 6 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఎంఈఓ – 2 ఇనాయతుల్లా ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు అంగన్వాడీ దశ నుంచి అన్ని సంస్థలను ఒకే చోట ఉంచాలన్న సంకల్పంతో ఫౌండేషన్ స్కూల్లు, అంగా న్వాడీలను ఒకేచటో నిర్వహించేల చూస్తుందన్నారు. అంగాన్వాడీ దశనుంచి వారికి ఒకే చోట విద్యను అందించేలా చేసేందుకు ఈ సర్టిఫికెట్ కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగం గానే అంగన్వాడీ టీచర్లకు ప్రథమ్ సంస్థ ద్వారా శిక్షణ ఆఫ్లైన్ ద్వారా శిక్షణను ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పౌష్టికాహారం, విద్యావిదానం, పాఠశాల వాతావరణాన్ని వారికి ఏలా అలవాటు చేయాలి అన్న విషయాలపై అవగాహన కల్పిం చామన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ నాగేశ్వరమ్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# రైతులకు ఉపాధి హామీ పథకం ద్వారా నూరు శాతం సబ్సిడీ అందించేందుకు కృషి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**పాలకొల్లు: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18, పల్లె వెలుగు** జిల్లాలో ఉద్యానవన పంటల ప్రోత్సాహానికి రైతులను గుర్తించి, ఉపాధి హామీ పథకం ద్వారా నూరు శాతం సబ్సిడీ అందించేందుకు క ృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం పాలకొల్లు మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరం నందు జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఏర్పాటుచేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటలకు నూరు శాతం సబ్సిడీ రుణాలు అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఉద్యానవన పంటల సాగును పెంచే దిశగా సంబంధిత శాఖ అధికారులు క ృషి చేయాలన్నారు. దీని కొరకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసి జిల్లా అంతట రైతులను గుర్తించి ఉపాధి హామీ ద్వారా నూరు శాతం సబ్సిడీ అందజేయడంపై పూర్తి అవగాహన కల్పించా లన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఒక్కొక్క రైతుకు రెండున్నర ఎకరాల పరిమితితో మామిడి, జామ, నిమ్మ, సపోటా, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్స్, కొబ్బరి, జీడి మామిడి, దానిమ్మ, నేరేడు, ఆపిల్ బేర్, గులాబీ, మల్లి, మునగ, పామాయిల్ తోటల సాగుకు మూడు సంవత్సరాల కాలవ్యవధిలో నూరు శాతం సబ్సిడీ అందజేయడం జరుగుతుందని తెలిపారు. మూడు సంవత్సరాల కాలానికి ఎకరా ఒక్కింటికి అత్యల్పంగా మునగ సాగుకు రూ.27,515/– లు, అత్యధికంగా దానిమ్మ సాగుకు రూ.2, 16,417/– లు అందజేయడం జరుగుతుందన్నారు. మొక్కల కొనుగోలు నుండి మూడు సం వత్సరాలు పాటు తోట నిర్వహణ నీళ్లు పెట్టుట, ఎరువులు తదితర ఖర్చులతో సహా ఈ సబ్సిడీ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఉద్యానవన పంటల సాగుకు రైతులను గుర్తించి జాబితాలను జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారికి అందజేయాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. మొట్టమొదటిగా పాలకొల్లు నియోజవర్గంలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి జాబితాను డ్వామా అధికారులకు అందజేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్నకారు రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నూరు శాతం సబ్సిడీని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ కే సిహెచ్ అప్పారావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఆర్.దేవేంద్ర కుమార్, తహసిల్దార్ వై.దుర్గ కిషోర్, ఎంపీడీవోఎన్.ఉమామహేశ్వరరావు,ఏపీడీసీ,ఏపీవోస్, టెక్నికల్ అసిస్టెంట్స్, ఈసీస్, పాల్గొన్నారు.

# ఆటోమొబైల్ మరియు ఆయిల్ అసోసియేషన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 .పల్లె వెలుగు** :నంద్యాల పట్టణంలో రోజకుంట ఏరియా లో ఆటో మొబైల్ మరియు ఆయిల్ అసోసియేషన్ నూతన కార్యాలయం ను నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .ఈ సందరరేగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ పట్టణంలో గత కొద్ది సంవత్సరాలుగా పదుల సంఖ్యలో ఆటోమొబైల్ మరియు ఆయిల్ వ్యాపారాలు నిర్వహిస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ చాలామంది ప్రజలు ఉన్నారని . కానీ వీరికి అసోసియేషన్ లేకపోవడంతో వీరి కష్టాలు ఎవరికీ చెప్పుకోవాలని తెలియక వీరంతా కలిసి ఒక నిర?యం తీసుకొని ఈరోజు ఒక అసోసియేషన్ ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని వీరికి ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటానని ఫిరోజ్ హామీ ఇచ్చారు . ఈ సందరరేగా ప్రెసిడెంట్ కబీర్ అహ్మద్ మాట్లాడుతూ ఈరోజు మా కార్యాలయం ఏర్పాటు చేసుకుంటూ కార్యాలయం ప్రారంభోత్సవానికి మంచితనానికి మారుపేరైన , పట్టణంలో ఏ సమస్య జరిగినా గాని నేనున్నానంటూ ముందుకు వచ్చి అందరికీ అండగా ఉంటున్న మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ,ఎన్ఎండి ఫిరోజ్ గార్లకు మా అసోసియేషన్ తరపున హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో మా అసోసియేషన్ సభ్యులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటారని ఆశిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో 39 వ వార్డు టిడిపి ఇంచార్జ్ జాకీర్ హుస్సేన్ , ఆటోనగర్ ప్రెసిడెంట్ జాకీర్ , అడ్వకేట్ ఖలీల్ , అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బచ్చ ఆనంద్ , సెక్రటరీ ముల్లా అబ్దుల్ అజీస్ , ట్రెజరర్ వెంకటరమణ రావు , ఈసి నెంబర్లు మంచా పద్మనాభ రావు , ఈపూరు చంద్ర మోహన్ , షేక్ సమీర్ పాల్గొన్నారు





# రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతాం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 . పల్లె వెలుగు** అత్యవసర వైద్య చికిత్సల కోసం నంద్యాల జిల్లా కేంద్రానికి వచ్చే వారి కోసం త్వరలో రెడ్ క్రాస్ ద్వారా కూడా రక్తం అందుబాటులో ఉంచుతామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు.మంగళవారం కేసీ కెనాల్ కాంపౌండ్ లోని మైనర్ ఇరిగేషన్ కార్యాలయ సమూహంలో ఏర్పాటు చేయబోయే రెడ్ క్రాస్ బ్లడ్ స్టోరేజ్ సెంటర్ భవనాన్ని కలెక్టర్ పరిశీలించి అక్కడి ఇంజనీర్లు, కమిటీ సభ్యులకు సూచనలిచ్చారు. బ్లడ్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభించేందుకు తగు ఏర్పాట్లు చేయాలని ఇంజనిరింగ్ అధికారులకు ఆదేశాలిచ్చారు. అలాగే భవన మరమ్మత్తు ఏర్పాట్లు ఎంత వరకు వచ్చాయో స్వయంగా పరిశీలిస్తూ వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, ట్రెజరర్ నాగేశ్వరరావు, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కార్యవర్గ సభ్యుడు ఉస్మాన్ భాష, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాం రెడ్డి, మున్సిపాలిటీ ఏఈ శశాంక్ తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూరు వైద్యశాల ఆకస్మిక తనిఖీ..

**వెలుగోడు పల్లె వెలుగు** : వెలుగోడు మండలం మోత్కూరు గ్రామంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలని నంద్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటరమణ మోత్కురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి రికార్డులను పరిశీలించి వైద్య సిబ్బంది హాజరు మందులను తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాల లో పనిచేస్తున్న వైద్యాధికారులు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సిబ్బంది సమయపాలన సరిగ్గా పాటించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీలైనంత వరకు నార్మల్ కాన్పు అయ్యే విధంగా చూడాలన్నారు.



# త్వరలో అందుబాటులోకి క్యాన్సర్ టీకా: కేంద్రమంత్రి జాదవ్

మహిళల్లో క్యాన్సర్ నివారణ కోసం టీకా

ఐదారు నెలల్లో టీకా అందుబాటులోకి వస్తోందన్న కేంద్రమంత్రి

ఈ టీకా వేసుకోవడానికి 9 నుండి 16 ఏళ్ల లోపు వయస్సు బాలికలు అర్హులని వెల్లడి

టీకాపై పరిశోధనలు పూర్తి కావొచ్చాయని, ట్రయల్స్ కొనసాగుతున్నాయని వివరణ

# బ్యాంకర్లకు కేటాయించిన లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయండి







**-2025-26 పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కింద 11,972 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 18 .పల్లె వెలుగు** :కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి బ్యాంకర్లకు కేటాయించిన రుణ మంజూరు లక్ష్యాలను 100% పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్లోని వీడియో కానారేన్స్ హాల్ లో ప్రభుత్వ పథకాల రుణ మంజూరుపై సంబంధిత అధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ నరసింహారావు, నాబార్డ్ డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ సుబ్బారెడ్డి, లీడ్ డిస్టిక్ మేనేజర్ రవీంద్ర కుమార్, స్టేట్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, కెనరా బ్యాంక్ రీజనల్ హెడ్ సుశాంత్ కుమార్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి. వెంకటరమణ, కేడీసీసీ బ్యాంక్ రీజనల్ మేనేజర్ విజయ్ కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన రుణాల మంజూరులో కొంతమేర ప్రగతి సాధించారని... పెండింగ్ లో ఉన్న లక్ష్యాన్ని కూడా మార్చి 15వ తేదీలోగా వంద శాతం పూర్తి చేయాలని బ్యాంకర్లను సూచించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం, పీఎం సూర్యఘర్, స్టాండ్ అప్ ఇండియా, పిఎం ఈజిపి, ముద్ర లోన్స్ తదితర పథకాలకు సంబంధించి రుణాల మంజూరులో వెనుకబడి ఉన్నారని నిర్దేశిత లక్ష్యం మేరకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. చేతివృత్తుల వారికి శిక్షణ ఇస్తున్నామని సంబంధిత వ్యక్తులందరికీ బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోపు రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బ్యాంకర్లను సూచించారు.ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ బిసి రుణాల మంజూరుకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలన్నిటినీ పూర్తి చేయాలన్నారు. వెనుకబడిన వర్గాల శ్రేయస్సు కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రుణాలను అందించి తోడ్పాటు ఇవ్వాలన్నారు. 5 లక్షల యూనిట్ల మంజూరు కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అర్హత సాధించకపోతే రెండు లేదా మూడు లక్షలకు మార్పు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే బ్యాంకర్లను సూచించారు.నాబార్డ్ ద్వారా 2025-26 సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ కింద 11,972 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు.

## యాగంటి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**బ్రహ్మోత్సవాల సమీక్ష సమావేశంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి**



**బనగానపల్లె ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** మహాశివరాత్రి సందరరేగా నిర్వహించే యాగంటి ఉమామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధి యాగంటిలో మంగళవారం సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసే దిశగా అందరూ సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు తన సొంత ఖర్చులతో ఉచితంగా లడ్డు పంపిణీ చేస్తామని తెలిపారు సమావేశంలో బనగానపల్లె మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందరరేగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల నిర్వహణ విషయంలో ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో భక్తులకు ఎలాంటి అసౌకర్యం రాకుండా చూడాలని అన్నారు. ప్రధానంగా క్యూలైన్ ఏర్పాట్లు, పారిశుద్యం, వైద్యం, ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. భక్తులకు ఆరోగ్యపరమైన సేవలు అందించే విషయంలో లోటుపాట్లు రాకుండా చూడాలని తాను హఠాత్తుగా వచ్చి తనిఖీ చేసి ఏర్పాట్లు పరిశీలిస్తానని హెచ్చరించారు. అదేవిధంగా బ్రహ్మోత్సవాల్లో వరుసగా 25,26,27 తేదీల్లో మూడురోజులు వాహనదారుల నుంచి టోల్గేట్ వసూలు చేయవద్దని ఆయన ఆదేశించారు. భక్తులకు విక్రయిస్తున్న లడ్డూలు నాణ్యత లోపించిందని ఆరోపణలు వచ్చాయని పేర్కొంటూ బ్రహ్మోత్సవాల సమయంలో తానే సొంత ఖర్చుతో ఐదు రోజులపాటు ఉచిత లడ్డూలను అందజేస్తామని అన్నారు. ఆలయంలో భక్తుల వేసవి కారణంగా ఇబ్బందిపడకుండా సొంత ఖర్చుతో ఏసీ సౌకర్యం కల్పిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. యాగంటి ఆయకట్టు గ్రామాల ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సవాల రోజుల్లో ప్రత్యేక దర్శనం పేరిట దూరప్రాంతలనుంచి వచ్చే భక్తులకు ఇబ్బంది పెట్టవద్దని ప్రతి క్యూలైన్ ద్వారానే స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో యాగంటి పల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి, ఆలయ డిఈవో, ఆలయ ఈవో బి చంద్రుడు,ఆలయ ప్రత్యేక అధికారి హరిచంద్ర రెడ్డి ఎంపీడీవో, ఎమ్మార్వో , ఆర్డబ్ల్యూఎస్, వైద్య , ఆరోగ్య ఆర్టీసీ, పోలీస్ డిపార్ట్మెంట్ శాఖలకుకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## తిప్పారెడ్డిపల్లె లో ఘనంగా పూజలు అందుకున్న అహోబిలేషుడు

**గ్రామంలో నెలకొన్న పండుగ వాతావరణం**



**రుద్రవరం ప్రతినిథి ఫిబ్రవరి 18 .పల్లె వెలుగు** పారువేట ఉత్సవాలలో భాగంగా అహోబిలేషుడు మంగళవారం నాడు తిప్పారెడ్డిపల్లెకు చేరుకున్నాడు. గ్రామాల్లో భక్తులు జ్వాలా నరసింహస్వామి, ప్రహ్లాద వరద స్వాముల వారికి విశేష పూజలు నిర్వహించారు. గ్రామ సమీపంలోకి పారువేట పల్లకి చేరుకోగానే గ్రామస్తులు మేళ తాళాలతో ఎదురెళ్లి పల్లకి వద్దకు చేరుకుని ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా గ్రామంలోకి స్వాగతించారు. పల్లకి గ్రామంలోకి చేరుకోగానే గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మంగళవారం నాడు పారువేట పల్లకి గ్రామంలో ముస్తాబు చేసిన తెలుపులపై స్వామి వారు కొలువు దీరారు. అనంతరం వేద పండితుల చేతుల మీదుగా భక్తులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. పారవేట ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ వరప్రసాద్ పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి మంచి ప్రగతి సాధించాలి :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 18,.పల్లె వెలుగు**ప్రధాన మంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని సంబంధిత అధికారులు, బ్యాంకర్లు సమన్వయంతో పనిచేసి మంచి ప్రగతి సాధించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు మంగళవారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుపై విద్యుత్ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమీక్షించి పలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 13,202 దరఖాస్తులు రిజిస్టర్ కాగా కేవలం 633 గృహాలకు మాత్రమే సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో ఈ పథకం అమలు సంతృప్తికరంగా లేదన్నారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకం విస్తృత స్థాయిలో అమలు చేయడానికి రాష్ట్రంలోనే అనువుగా ఉన్న ఏకైక జిల్లా పశ్చిమగోదావరి జిల్లా అన్నారు. ప్రజలకు సోలార్ ప్యానల్ ఏర్పాటుపై అవగాహన కల్పిస్తే పెద్ద ఎత్తున ప్రజలు ముందుకు వచ్చి సోలార్ విద్యుత్ ఏర్పాటుకు సంసిద్ధంగా ఉంటారన్నారు. విద్యుత్ అధికారులు ఈ పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించడంలో అశ్రద్ధ కానవస్తుందన్నారు. ఆర్థికంగా బలంగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు అవగాహన కల్పిస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునన్నారు. ఈ పథకం ప్రారంభించి సంవత్సరకాలం పూర్తయిన పూర్తిస్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడంలో వెనుకబాటు కనిపిస్తుంది అన్నారు. ఈ సందరరేగా బ్యాంకర్లు, విద్యుత్ శాఖ అధికారులు, వెండర్లు లేవనెత్తిన పలు అంశాలపై సందేహాలను నివృత్తి చేస్తూ, అధికారులకు పలు సూచనల చేశారు. ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని సంబంధిత ఎంపీడీవో, బ్యాంకర్లు కలిసి ఆ గ్రామంలో అవగాహన, రిజిస్ట్రేషన్, బ్యాంకు రుణం కోసం దరఖాస్తు సమర్పణ, సోలార్ ప్యానల్ ఏర్పాటు వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు. మంచి పురోగతి సాధించి వచ్చే సమావేశానికి అధికారులు హాజరుకావాలని ఆదేశించారు ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఏ. రఘునాథ బాబు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ భీమవరం ఎన్.వెంకటేశ్వర్లు, నరసాపురం మధు కుమార్, తాడేపల్లిగూడెం నరసింహమూర్తి, ఎఇలు, వెండార్స్, తదితరులు పాల్గొన్నారు.



## బలేరామలింగేశ్వర స్వామి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష :జిల్లా కలెక్టర్ కె వెట్రి సెల్వి



**ఏలూరు చీఫ్ బ్యూరో (ముసునూరు),ఫిబ్రవరి,18: పల్లె వెలుగు** బలేరామలింగేశ్వరస్వామి వారి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించేందుకు మంగళవారం బలివే ఆలయానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కు ఆలయ ఈవో, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో, మంత్రోచ్చరణతో స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కు అంతరాలయంలో స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను కలెక్టరు కు అందించారు. నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనరు రంగారావు, దేవస్థానం ఈవో పామర్తి సీతారామయ్య, తహశీల్దారు కె. రాజ్ కుమార్, యంపిడివో జి. రాణి, తదితరులు పాల్గొన్నారు.

## దళిత యువకుడిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలి.

**- ఎమ్మార్పీఎస్ నాయకులు**




**కొత్తపల్లి: పల్లె వెలుగు** మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామానికి చెందిన దళిత (మాదిగ) యువకుడిపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు కె. నాగరాజు, బి. బాలయేసు, ఎన్. ప్రేమ్ రాజ్, ఎస్. విజ్జిలు డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఎదుట బాధితునితో కలసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మండలంలోని పెద్దగుమ్మడాపురం గ్రామానికి చెందిన మాదిగ ఉశేనయ్య కుమారుడు అశోక్ గ్రామ పోలిమేరలోని కౌలురైతు ఆటో శీనుకు చెందిన బీడు భూమిలో తనకున్న మేకలను మేపుకుంటున్నాడు. అయితే అదేగ్రామానికి చెందిన జడ్డు శివారెడ్డి కుమారుడు జడ్డు వెంకటేశ్వరరెడ్డి అనే యువకుడా ఒరే ఇక్కడ ఎందుకు మేకలు' మేపుతున్నావు ఎక్కడికన్న వెల్లి మేపుకో అని దురుసుగా మాట్లాడాడు. అయితే అశోక్ కన్నా వేంకటేశ్వరరెడ్డి చిన్నవాడు కావడంతో అది బీడుభూమి లేరా పొలం అతన్ని అడిగాను మేపుకో మన్నాడని కొద్దిసేపు మేపుకొని పోతాలే అని సమాదానం ఇచ్చాడన్నారు. నేను రెడ్డిని, ఎక్కువజాతి వాడిని నువ్వు తక్కువజాతి వాడివి నన్ను ఓరే అంటవా అని, నువ్వేంతా.. నీ బ్రతుకేంతా అని లకార పదజాలంతో కులంపేరుతో దురాషేలాడుతూ ఇష్టం వచ్చినట్లు తిట్టి, కిందపడేసి కాళ్లతో తన్నుతూ, గొంతుపై నులుముతూ, పిడిగుద్దులతో దాడి చేయడం హేయమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్రవర?ం అనే అహంకారంతో దళితుడిపై దాడిచేసి ఏం చేసుకుంటాఓ చేసుకో అని భయభ్రాంతులకు గురిచేసిన వెంకటేశ్వర రెడ్డిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమైన కొత్తపల్లి పోలీసు స్టేషన్లో పిర్యాదు చేశామని చెప్పారు. వేంకటేశ్వర రెడ్డిపై కఠిన చర్యలు. తీసుకోక పోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్పిఎస్ నాయకుడు కనక నాగన్న. నాయకులు ప్రభు, నాగరాజు, రమేష్, ఈశ్వరయ్య. బాలచంద్రుడు. చిన్న పక్కిరయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు కుంభమేళాలు దోహదం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**





**ప్రయాగరాజ్ చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** ఆధ్యాత్మికతకు, సంప్రదాయాలకు కుంభమేళాలు పునాదులని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత అభిప్రాయపడ్డారు. మహా కుంభమేళా ఆధ్యాత్మిక కార్యక్రమం మాత్రమే కాదని, కోట్లాదిమంది భారతీయుల సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. మంగళవారం ప్రయాగ్ రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద భర్త సి.వెంకటేశ్వరరావు, కుమారుడు జగదీష్ తో కలిసి మంత్రి సవిత పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందరరేగా గంగానదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కుంకుమ, పువ్వులు సమర్పించి హారతి ఇచ్చారు. పితృదేవతలకు తర్పణాలు వదిలి, బ్రాహ్మణులకు వస్త్ర దానం చేశారు. 'అమృత ఘడియల్లో పవిత్ర నదుల్లో పుణ్య స్నానాలు ఆచరించడం వల్ల మోక్షం లభిస్తుందని పురాణాలు, వేదాలు చెబుతున్నాయి. కుంభమేళాలు భారతీయ ఆధ్యాత్మికతకు, సంస్కృతీ సంప్రదాయాలకు పునాదులు వంటివి. ముఖ్యంగా ధర్మంపై విశ్వాసం పెంపుదలకు, ఆధ్యాత్మిక జ్ఞాన సముపార్జనకు మార్గం చూపుతాయని కోట్లాదిమంది నమ్మకం' అని ఒక ప్రకటనలో మంత్రి సవిత తెలిపారు.

## అరటి తోటలు, నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



**సిరివెళ్ల. ఫిబ్రవరి 18 . పల్లె వెలుగు:**సిరివెళ్ల మండలం మహాదేవపురం గ్రామంలో అరటి తోటలు, పూల తోటల నర్సరీని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పరిశీలించారు. మంగళవారం సిరివెళ్ల మండలం మహాదేవపురం, బోయలకుంట్ల గ్రామాలలోని అరటి తోటలు, పూల, కూరగాయల తోటల నర్సరీని పరిశీలించారు. రైతుల పొలాలను సూపర్ చెక్ చేస్తూ ఏ మొక్కలను పెంచుతున్నారనే వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.బోయలకుంట్ల గ్రామంలో జింకల నారాయణ, లక్ష్మీ దంపతుల పూల, కూరగాయ తోటల నర్సరీలను పరిశీలిస్తూ మొక్కల పెంపకం, నిర్వహణ బాగుండడంతో కలెక్టర్ ప్రశంసిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు.



## పటిష్టంగా పైలెట్ రీ సర్వేను నిర్వహించాలి. జెసి విష్ణుచరణ్

**రీ సర్వేను పరిశీలిస్తున్న జెసి**

**రుద్రవరం ప్రతినిథి ఫిబ్రవరి 18పల్లె వెలుగు** మండలంలోని బీరవోలు గ్రామంలో నిర్వహిస్తున్న పైలెట్ రీ సర్వేను పటిష్టంగా నిర్వహించాలని జెసి విషు? చరణ్ అన్నారు. మంగళవారం బీరువోలు గ్రామంలో నిర్వహిస్తున్న రి సర్వే ను ఆయన పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ పైలెట్ రీ సర్వేను ప్రారంభించిందని కావున రీసర్వే కు ప్రతి ఒక్క రైతు హాజరయ్యే విధంగా రెవెన్యూ సిబ్బంది చూడాలన్నారు. రీ సర్వేలో ఎలాంటి అవకతవకలు నిర్వహించకుండా చిత్తశుద్ధితో సర్వే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడి జయరాజ్, ఐ ఓ ఎస్, డి ఐ ఓ ఎస్ చెన్నయ్య, తాహసిల్దార్ మల్లికార్జునరావు, కమ్యూనిటీ సర్వేయర్, వీఆర్వోలు, విలేజ్ సర్వేయర్లు, తదితర సిబ్బంది టీడీపీ నాయకులు లక్ష్మీకాంత్ యాదవ్ గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.



# రీ సర్వే గ్రౌండ్ ట్రూ తినింగ్ పనులు సరిహద్దుల మ్యాపులను పరిశీలించిన: జిల్లా జాయింట్ కలెక్టర్





## టి ,రాహుల్ కుమార్ రెడ్డి

**మొగల్తూరు చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18. పల్లె వెలుగు** రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి రికార్డులు ఆధునీకరించెందుకే ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించటం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారులి మంగళవారం మొగల్తూరు మండలం కె.పి పాలెం గ్రామంలో జరుగుచున్న రీ సర్వే గ్రౌండ్ ట్రూతినింగ్ పనులను, సరిహద్దుల మ్యాపులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులు గుర్తించి ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించటం జరుగుతుందన్నారు. సర్వే పనులు వేగవంతం చేయాలని అన్నారు. సర్వే నిర్వహించే ముందు భూ యజమానులకు తెలియజేయాలని వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు అభ్యంతరాలు ఏమైనా తెలియజేస్తే నమోదు చేసుకోవాలని అన్నారు. రైతులు భూములకు ఖచ్చితమైన హద్దులను గుర్తించి రికార్డులు ఆధునీకరణ చేసేందుకు ప్రయోగాత్మకంగా తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. రైతులకు ముందుగా సమాచారం అందించిన తర్వాతే సర్వే నిర్వహించాలన్నారు. రైతులు అభ్యంతరాలను%ష్ట్ర% ప్రామాణికంగా తీసుకుని వాటిని నివ ృత్తి చేయాలని అన్నారు. దస్తావేజులు తప్పులు ఉంటే సరిచేయాలని సూచించారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులతో మాట్లాడారు రీసెర్వేపై రైతులుకి అవగాహన కల్పించారు. అధికారులు ముందుగా మీకు నోటీసులు అందజేస్తున్నారా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. రీ సర్వే పనులకు సంబంధించి రైతులు అధికారులకు సహకరించాలని అన్నారు. దస్తావేజులు తప్పొప్పులు ఏమైనా ఉంటే అధికారులు ద ృష్టికి తీసుకువచ్చి సరి చేయించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి రైతులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, తాహసిల్దార్ కె.రాజ్ కిషోర్, డివిజన్ సర్వే అధికారి కుమార్, మండల సర్వే ధనరాజ్, రీసర్వే డిటి, వీఆర్వో లు, గ్రామ సర్వేలు, సిబ్బంది , రైతులు తదితరులు పాల్గొన్నారు..

## కేంద్ర బడ్జెట్ సవరించాలని వినతి పత్రం అందజేత.



**కేసముద్రం, ఫిబ్రవరి 18 పల్లె వెలుగు):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించాలని కోరుతూ మంగళవారం కేసముద్రంలో సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ దామోదర్ కు సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 బడ్జెట్ కార్మికులకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు, ఉపాధి హామీ కూలీలకు, నిరుద్యోగులకు ఆమోదయోగ్యంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి సబ్బండ వర్గాలకు ఆమోదయోగ్యంగా ఉండే విధంగా వెంటనే సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు చాగంటి కిషన్, జల్లె జయరాజు, వేల్పుగొండ సావిత్ర, సోమారపు ఎల్లయ్య, లక్ష్మయ్య, రమేష్ పాల్గొన్నారు.


## బిజెపిలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు.



**కేసముద్రం,ఫిబ్రవరి 18పల్లె వెలుగు** కేసముద్రం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు మంగళవారం ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బిజెపి లో చేరారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో మంగళవారం నూతన జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్కాజిగిరి నియోజకవర్గం పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివ ృద్ధి కార్యక్రమాలకు ఆకర్షతులై కేసముద్రానికి చెందిన పలుస రవీందర్ గౌడ్, చిట్టోజు చక్రధర చారి, ఎలగలబోయిన శ్రావణ్ కుమార్ లు బిజెపిలో చేరినట్లు మండల అధ్యక్షుడు ఉప్పునూతుల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు పొదిల నరసింహారెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల మండల కన్వీనర్ గాంతి వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు ఓలం శ్రీనివాస్, వేముల కొమ్మాల్ రెడ్డి, కొండపల్లి మహేందర్ రెడ్డి, జమ్ముల గోపాల్ రెడ్డి, రామడుగు వెంకటాచారి, కంచు సురేందర్, బోనగిరి ఉపేందర్, వెంకటేష్, మల్యాల రాములు, బొల్లోజు వీరాచారి, మూడవత్ అశోక్, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి.





### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

**కేసముద్రం, ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కానారేన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం ద ృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఐడిఓసి మొదటి అంతస్తు లోని వీడియో కానారేన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీర బ్రహ్మాచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు. వీడియో కానారేన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపట్టాలని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ వీడియో కానారేన్స్ లో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంఎల్ఏ





**కేసముద్రం, ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, మండల నాయకులతో ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కలిసి నియోజకవర్గ ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తల తరపున హ ృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు నియోజకవర్గం ప్రజల తరపున పార్టీ శ్రేణులు నిర్వహించిన కార్యక్రమాల పట్ల క ృతజ్ఞతలు తెలిపారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులు కి కళ్ల జోళ్లు పంపిణీ..



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా రుద్రవరం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నర్సాపురం వైద్యాధికారి డాక్టర్ బాబు అధ్యక్షతన విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. మంగళవారం ఆదర్శ పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి 29 మందికి కళ్లద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం కోసం ప్రత్యేక ద ృష్టి సారిస్తూ కీలక ప్రక్రియను ప్రారంభించిందని, పిల్లలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం ద్వారా వారి ద ృష్టి సమస్యలను గుర్తించామని, అవసరమైన వారికి ఉచిత కళ్లద్దాలను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బ ృందం వైద్య సిబ్బంది హరి ప్రియ, కవిత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## చంటిబిడ్డను ఎత్తుకొని డ్యూటీ చేస్తున్న మహిళా కానిస్టేబుల్



**పల్లె వెలుగు : ఫిబ్రవరి: 18** న్యూఢిల్లీ రైల్వే స్టేషన్లో మహా కుంభమేళాకు వెళ్లే రైలు ఎక్కేందుకు జనం తోసుకుంటూ పరుగులు తీస్తుండగా జరిగిన తొక్కిసలాటలో 18 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన తర్వాత ఢిల్లీ రైల్వే స్టేషన్లో భద్రతా చర్యలను పెంచారు. ఈ సందర్భంలో, సోషల్ మీడియాలో ఒక ఫోటో వైరల్ అవుతోంది, ఇందులో %రాఖీ% మహిళా కానిస్టేబుల్ ఒకరు చంటిబిడ్డను ఎత్తుకొని, మరో చేత్తో లాఠీని పట్టుకుని విధులు నిర్వహిస్తున్నారు.

## విద్యుత్తు తీగలు తగిలి టిప్పర్ దగ్ధం



**పల్లె వెలుగు : ఫిబ్రవరి:18** యర్రగుంట్ల మండలం పరిధిలోని చిన్న దండ్లూరు గ్రామం నందు టిప్పర్ డ్రైవర్ ట్రాలీ పైకి ఎత్తగా విద్యుత్ తీగలు తగిలి, టిప్పర్ కు మంటలు అంటుకొని టిప్పర్ మొత్తం కాలిపోవడం జరిగింది. టిప్పర్ కి షాక్ సర్క్యూట్ కావడం తో, దాని డ్రైవర్ సంఘటన స్థలంలో తీవ్ర గాయాలు కావడం జరిగింది అతనిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## గోపవరం గ్రామ సచివాలయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య గారు



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు : ఫిబ్రవరి:18** ప్రొద్దుటూరునియోజకవర్గ పరిధిలోని గోపవరం గ్రామం నందు గ్రామ సచివాలయాన్ని సందర్శించి ప్రతీ ఒక్క అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రజల నుండి వచ్చే వినతులను త్వరతరగతిన పరిష్కారం చూపే విధంగా పనిచేయాలని చెప్పడం జరిగినది, అనంతరం గ్రామంలోని అంగన్ వాడి కేంద్రాన్ని సందర్శించి అక్కడ పనిచేయుచున్న వారితో మాట్లాడి ప్రభుత్వం ద్వార పిల్లలకు అందించే పౌష్టిక ఆహారాలు ఎలా అందుతున్నాయో పిల్లలను అడిగి తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య గారులి కార్యక్రమంలో స్థానిక నాయకులు లక్ష్మణ్, సుబ్బారావు పాల్గొన్నారు



# గ్రామాలలోతాగునీరు కరెంటు సమస్యలు రాకుండా చూసుకోవాలి





## వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా సమగ్ర కార్యచరణ ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీమతి శాంతి కుమారి తెలిపారు.

**ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** మంగళవారం డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం, హైదరాబాద్ నుండి వేసవిలో త్రాగునీరు, విద్యుత్ సమస్యలు రాకుండా చేపట్టాల్సిన చర్యలు, యాసంగిలో సాగునీరు, రైతు భరోసా, సంక్షేమ వసతి గృహాలు తనిఖీ ప్రజాపాలన కుటుంబ సర్వే దరకాస్తులు ఆన్లైన్ తదితర అంశాలపై ఆయా శాఖల ముఖ్య కార్యదర్శులతో కలిపి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సందరరేగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలంలో త్రాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బంది రాకుండా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పైపులైన్స్ లీకేజీ లు లేకుండా అరికట్టాలని అన్నారు.ఆర్ డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ ఇంజినీరింగ్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని అన్నారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని తెలిపారు. యాసంగి పంటలకు సాగునీటి సమస్య రాకుండా ప్రాజెక్టులు, చెరువులల్లో నీటి లభ్యతను పరిశీలించాలని తెలిపారు. నిరంతరం తనికీలు నిర్వహిస్తూ అక్రమ నీటి వాడకాన్ని, నీటి వృధాను అరికట్టాలని స్పష్టం చేశారు. యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన సేవలు అందించాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. వీడియో కానారేన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని సొసైటీల్లో యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. క్రమం తప్పక వ్యవసాయ అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మంచినీటి కొరత వచ్చిన గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని, స్థానిక వనరులను గుర్తించాలని తెలిపారు. లీకేజీ లు అరికట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, ఈ ఈ పి ఆర్, డి సి ఎస్ ఓ, డి ఏ ఓ, డి ఈ ఎలక్ట్రిసిటీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# వేసవిలో కూరగాయల సాగుతో రైతులకు లాభాలు:మరియన్న



**కేసముద్రం, ఫిబ్రవరి 18పల్లె వెలుగు :** మహబూబాబాద్ జిల్లాలో రైతులు మార్కెట్ లో డిమాండ్ ఉన్న పంటలు, కూరగాయల, పూల సాగుచేసి రైతులు నికర ఆదాయం పొందాలని జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న తెలిపారు. మంగళవారం మహబూబాబాద్ రైతు వేదికలో కూరగాయల సాగు పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వేసవిలో కూరగాయల సాగు చేపట్టి రైతులు లాభం పొందాలని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో 2,537 ఎకరాలలో రైతులు కూరగాయల సాగు చేస్తున్నారని, ప్రస్తుత జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలలో టమాట, వంగ, గోరు చిక్కుడు, బెండ, దోస, సొర, ఆకుకూరలు, కొత్తిమీర, పుదీనా తదితర కూరగాయల సాగువలన లాభం కలుగుతుందని రైతులు సూచించారు. ఆధునిక పద్ధతులలో భాగంగా ఎత్తైన మడులు, పందిరి పై సాగు, ట్రెల్లీస్ పద్ధతిలో, బిందు సేద్యం, మల్చింగ్ విధానం, సేంద్రియ పద్దతులను పాటించడం వలన నాణ్యమైన దిగుబడులతో పాటు 30 నుంచి 40 శాతం ఉత్పత్తి అదనంగా పెరుగుతుందన్నారు. టమాట, ఇతర కూరగాయల పంటలను విడతల వారీగా సాగు చేయాలని, ఇందులో ఒక దశ నారు, ఒక దశ పూత పిందె, ఒక దశ కాత ఉండే విధంగా చూసుకోవాలన్నారు. దీనివలన మార్కెట్ కు నిరంతరం సరఫరా ఉండి, గిట్టు బాటు ధర వస్తుందన్నారు. రైతులు వర్మి కంపోస్ట్, వేప పిండి, కానుగ పిండి, వేప నూనే వాడకంతో పాటు పూర్తి సేంద్రియ పద్ధతుల్లో, ఆధునిక పద్ధతుల్లో సమీకృత వ్యవసాయాన్ని చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటగా కూరగాయలు సాగును ప్రోత్సహించేందుకు గాను ఎకరానికి రూ.2,100 రాయితీ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ అధికారి జినుగు మరియన్నతో పాటు వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస రావు, వ్యవసాయ అధికారులు తిరుపతి రెడ్డి, రాజు, రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి , జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి, రామలింగేశ్వరస్వామి దర్శనానికి ఆన్లైన్ వెబ్సైట్ ప్రారంభించిన- మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి .





**మేడ్చల్ ,కీసర పల్లె వెలుగు ఫిబ్రవరి 18:** కీసరగుట్ట శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి , జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి, రామలింగేశ్వరస్వామి దర్శనానికి ఆన్లైన్ వెబ్సైట్ ప్రారంభించిన మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మహాశివరాత్రి పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ %--% మల్కాజిగిరి జిల్లా కీసర మండలంలోని కీసర గుట్ట (కేసరగిరి క్షేత్రం) శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను వైభోవేతంగా నిర్వహించాలని ఈ విషయంలో భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మహాశివరాత్రి సందరరేగా ఈనెల 24వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లపై ఆలయంలోని కార్యాలయంలో ఆలయ ఛైర్మన్ నారాయణ శర్మ, ఆలయఈఓ సుధాకర్ రెడ్డి, జిల్లా అధికారులు, ఆలయ కమిటీతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చేసే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. అధికారులందరు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యం కల్పించాలని సూచించారు. మహాశివరాత్రితో పాటు అంతకు ముందు, తర్వాత రోజుల్లో సైతం భక్తులు ఎక్కువగానే వస్తారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆలయ సిబ్బంది సైతం ఎక్కువ మందికి స్వామి వారి దర్శనం కలిగేలా చూడాల్సిందిగా సూచించారు. బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్ లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయాలని, అదే విధంగా వృద్దులకు, దివ్యాంగుల కోసం ఆటోలను అందుబాటులో ఉంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారీకేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో మున్సిపాలిటి అధికారు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి , ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అలాగే గుట్ట కింద ఉన్నచెరువు దగ్గర గజఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులకు సూచించారు. ఈ సందరరేగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్ కు తెలిపారు. అత్యవసర విభాగాలైన పోలీసు, ట్రాఫిక్, విద్యుత్తు, ఫైర్, మెడికల్, శానిటేషన్ విభాగాలలో మూడు షిఫ్టులలో విధులు నిర్వహించేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను సూచించారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో శ్రీ రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శనం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఆన్లైన్ వెబ్సైట్నుఅదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సమావేశంలో ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, పోలీసు, విద్యా, వైద్య, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ట్రాఫిక్, సమాచార, మత్స్య, ఫైర్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.





# కొమురమ్మ భౌతికాయాన్నికి నివాళి అర్పించిన పోరిక గోవింద్ నాయక్



**ములుగు జిల్లా బ్యూరో ఎవరు 18 పల్లె వెలుగు** వెంకట పూర్ మండలం పట్వారీ పల్లి గ్రామంలోని భారాస పార్టీకి చెందిన కార్యకర్త తల్లి కొమురమ్మ మరణించగ ఆమె నివాసంలో భౌతికాయాన్ని పూల మాల వేసి నివాళి అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు.అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ వారి కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనో ధైర్యం ప్రసాదించాలని కోరుకుంటూ సంతాపం తెలియజేసారు. కొమురమ్మ పార్ధీవ దేహానికీ నివాళి అర్పించిన వారిలో పోరిక గోవింద్ నాయక్ తో పాటు గ్రామ పార్టీ అధ్యక్షులు గుండార రమేష్,కొండం సంపత్ రెడ్డి,అజ్మీరా సామెల్,దేవ కుమార్ పాల్గొన్నారు.

# సమీక్ష సమావేశం జిల్లా, వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి,




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 18:** మేడ్చల్ –మల్కాజిగిరి జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సీ. ఉమా గౌరి, డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కీసర, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు, జిల్లా ఆరోగ్య కార్యక్రమ అధికారులు, మరియు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ సివిల్ సర్జన్లు పాల్గొన్నారు. ఈ సందరరేగా, ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి మరియు ప్రజలకు మరింత చేరువ అయ్యేలా అవసరమైన సూచనలు డాక్టర్ ఉమా గౌరి అందించారు.



# ప్రభుత్వం అందించే నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను మహిళ విద్యార్థులు అందిపుచ్చుకొని లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తెలిపారు.








**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా పల్లె వెలుగు ఫిబ్రవరి 18:** ప్రభుత్వం అందించే నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను మహిళ విద్యార్థులు అందిపుచ్చుకొని లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తెలిపారు. శామీర్ పేట్ లో నిర్వహిస్తున్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ, పిజి మహిళా కాలేజీ జగద్గిరిగుట్ట మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు రాధికా గుప్తా తనిఖీ చేసారు.ఈ సందరరేగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ విద్యార్థులు తమకంటు లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా మార్గలను ఎంచుకొని లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.అదనపు కలెక్టరు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కాలేజీని తనిఖీ చేసారు. విద్యార్థులు చేసిన పరిశోధనలను అదనపు కలెక్టరు పరిశీలించారు. కాలేజీలో మౌలిక వసతులు సరిగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరిపడా కంప్యూటర్లు, ల్యాప్ టాప్ లు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మెను ప్రకారం భోజనం అందుతుందా అని అడిగి తెలుసుకున్నారు. మెను చార్ట్, కాలేజీలోని వంట శాల, స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ ఇష్రత్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 1 నుంచి కొత్త పాస్ పుస్తకాలు రెవెన్యూ డిపార్ట్మెంట్

పల్లె వెలుగు : ఫిబ్రవరి 18 రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉన్న కొత్త పాసుపుస్తకాలను ఏప్రిల్ 1 నుంచి పంపిణీ చేయాలని రెవెన్యూ శాఖ నిర?యించింది. మార్చి నాటికి సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు తొలగింపు రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఆంధ్రప్రదేశ్ రాజముద్ర ఉన్న కొత్త పాసుపుస్తకాలను ఏప్రిల్ 1 నుంచి పంపిణీ చేయాలని రెవెన్యూ శాఖ నిర?యించింది. భూముల రీసర్వే జరిగిన 8,680 గ్రామాల్లో జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష పేరిట ఇచ్చిన పాసుపుస్తకాలను వెనక్కి తీసుకొని, వాటిస్థానంలో కొత్తగా ముద్రించిన పుస్తకాలను ఇవ్వనుంది. ఈ మేరకు మంగళవారం జరిగిన కార్యదర్శుల సమావేశంలో సీఎం చంద్రబాబుకు రెవెనూ మంత్రి అనగాని సత్యప్రసాద్ నివేదించారు. పాసుపుస్తకాలపై జగన్ బొమ్మలు ఉండటంతో వాటిని రైతులు తిరస్కరిస్తున్నారని చెప్పారు. మార్చి నాటికి సర్వేరాళ్లపై జగన్ బొమ్మలు, పేర్లు తొలగించే కార్యక్రమం కూడా పూర్తవుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సులు, రీసర్వే గ్రామాల్లో జరిగిన సభల్లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను ఈ నెలాఖరు నాటికి పరిష్కరిస్తామని మంత్రి పేర్కొన్నారు. ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం కేంద్రం పరిశీలనలో ఉందని ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్.పి. సిసోడి యా వెల్లడించారు. కేంద్రం ఆ చట్టాన్ని త్వరగా ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. భూముల అక్రమాల నిగ్గు తేల్చేందుకు ప్రత్యేక టాస్కోర్స్




ఏర్పాటుకు త్వర లో ఉత్తర్వులు జారీ చేస్తామని, ఇప్పటికే సీసీఎల్ఏ మార్గదర్శకాలు ఇచ్చారని సిసోడియా వివరించారు.

# శ్రీశైలం దేవస్థానం లో మహాశివరాత్రి ఏర్పాట్లు

పల్లె వెలుగు ఈ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు 19.02.2025 నుండి 01.03.2025 వరకు 11 రోజులపాటు నిర్వహింపబడనున్నాయి. ఫిబ్రవరి19వ తేదీ ఉదయం 9.00 గంటలకు యాగశాల ప్రవేశముతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. మార్చి 1వ తేదీన రాత్రి జరిపే పుష్పోత్సవ, శయనోత్సవాలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

**ముఖ్య కార్యక్రమాలు:** 19.02.2025 - , ధ్వజ రోహణ 20.02.2025 -భ ృంగివాహనసేవ, 21.02.2025 - . హంస వాహన సేవ 22.02.2025- మయూరవాహనసేవ, 23.02.2025- రావణవాహనసేవ 24.02.2025- పుష్పపల్లకీసేవ 25.02.2025 -



గజవాహనసేవ 26.02.2025 - మహాశివరాత్రి ప్రభోత్సవం- నందివాహనసేవ, లింగోదవేకాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం - పాగాలంకరణ స్వామిఅమ్మవార్ల బ్రహ్మోత్సవ కల్యాణం 27.02.2025 - రథోత్సవం తెప్పోత్సవం 28.02.2025 యాగ పూరా?హుతి, ధ్వజావరోహణ 01.03.2025 - అశ్వవాహనసేవ, పుష్పోత్సవం, శయనోత్సవం

**పట్టువస్త్రాల సమర్పణ :** 19.02.2025- శ్రీ కాళహస్తీశ్వరస్వామివార్ల దేవస్థానం, శ్రీకాళహస్తి 20.02.2025 %--% శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం, ద్వారకా తిరుమల 21.02.2025 - శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ 22.02.2025 - ఉదయం శ్రీవరసిద్ధివినాయకస్వామివార్ల దేవస్థానం- కాణిపాకం సాయంకాలం %--% తిరుమల తిరుపతి దేవస్థానం 24.02.2025- రాష్ట్ర ప్రభుత్వం

# ఆశ వర్కర్ల సమస్య పై జిల్లా హాస్పిటల్ అధికారులతో కార్పొరేటర్ శ్రవణ్ భేటీ



మల్కాజ్గిరి పల్లె వెలుగు ఫిబ్రవరి 18: ఆశ వర్కర్లు హాస్పిటల్ లోకి రావొద్దు అంటూ చీదరించుకుంటున్నారని, కాన్పు కోసమో, వాక్సిన్ కోసమో తెచ్చిన పేషెంట్స్ ను చూడర్లేదంటూ ఆశ వర్కర్లు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కు ఫిర్యాదు చెయ్యడం తో వారితో కలిసి జిల్లా ఆసుపత్రికి వెళ్లారు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్. హాస్పిటల్ సూపరిటెండ్ సునీత అందుబాటు లో లేకపోవడంతో ఆర్. ఎం ఓ శివకిరణ్, డా.సంగీత్ లతో భేటీ అయ్యారు. ఆశ వర్కర్లకు స్థిర వేతనం ఉండదని, తెచ్చిన రోగులను బట్టి వారికీ ప్రభుత్వం చెల్లిస్తుందని కావున వారికీ సహకరించాలని ఆర్. ఎం. ఓ ను కోరారు వాస్తవానికి జిల్లా ఆసుపత్రి పి. హెచ్. సి దని, వారిని అక్కడకు రానీకపోవడం వల్ల రోగులు కూడా నష్టపోతారన్నారు. ఆశ వర్కర్లకు రోగం వస్తే ప్రాధాన్యత తో వారికీ వైద్యం అందించాలని కోరారు. నేరెడీమేట్ లోని పి. హెచ్. సి ను మల్కాజిగిరి ప్రజల కోసం ఇక్కడకు మార్చాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్లు హేమలత, వసంత, శిరీష, లక్ష్మి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.ఐ కమిషనర్లను నిర్మించాలి



ములుగు జిల్లా ఫిబ్రవరి 18 పల్లె వెలుగు ఈరోజు వరంగల్ జిల్లా ఎన్ హెచ్ ఆర్ సి కమిటీ ఆధ్వర్యంలో సమావేశమైన జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య సార్ ను కలిసి పలు విషయాలను చర్చించిన అనంతరం జగిత్యాల జిల్లా సామాజిక ఉద్యమకారులు, ఆర్టీఐ కార్యకర్త సత్యనారాయణ. సమాచార హక్కు చట్టం కమిషనర్లను, మానవ హక్కుల కమిషన్ కమిషనర్లను, లోకాయుక్తలో జడ్జిలను రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన నియమించే విషయంపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా కార్యచరణ చేయాలని ఈ సందర్భంగా సమావేశంలో నిర?యించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు గోరపూడి భాస్కరరావు, సంజీవ, గ్రేటర్ వరంగల్ ప్రధాన కార్యదర్శి కోమాండ్ల శ్రీనివాస్, గణేష్ యాదవ్, ఏం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధవృద్ధులకు అన్నదానం



వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 18: స్థానిక అమ్మ అనాధ వ ృద్ధాశ్రమంలోని వ ృద్ధులకు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. అనకాపల్లి బిజెపి ఎంపి సీఎం రమేష్ నాయుడు జన్మదినం సందర్భంగా మంగళవారం ఆ పార్టీ నాయకులు వేడుకను ఘనంగా నిర్వహించారు. వ ృద్ధుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అలాగే పండ్లు-స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు దొంతు సుమన్, మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు నాగరాజు, మునగల చంద్ర, శివక ృష?, విషు?వర్ధన్, మణీ, శ్రీను, పవన్, కేశవ, ఆశ్రమ నిర్వాహకుడు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న న్యూరో వైద్య శిబిరం

**- ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**- అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్**

వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 18:- : ఈనెల 23న ఉచిత న్యూరో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి సునీల్ కుమార్ అన్నారు. అవోపా, నవీన్ న్యూరో కేర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక శ్రీవాసవి కళ్యాణ మండపంలో ఈనెల 23 ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వైద్య శిబిరం అందుబాటులో ఉంటుందన్నారు. వివిధ నరాల సమస్యలతో బాధపడుతున్న వారికి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్వీ నవీన్ ప్రసాద్ ఉచితంగా వైద్య సేవలు అందిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివిధ పరిక్షలతో పాటు మందులు కూడా ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. మరిన్ని వివరాలకు అవోపా కార్యవర్గాన్ని సంప్రదించాలని కోరారు.




# ప్రజా క్షేత్రంలో కి వెళ్లి ప్రజలకు సేవలు అందించాలి.

**ఎమ్మెల్యే గిత్త జయసూర్య.**



నందికొట్కూరు ఫిబ్రవరి 18 పల్లె వెలుగు గ్రామీణ స్థాయిలోనే ఉద్యోగులు ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ వారికీ సేవలందించాలని , సచివాలయ వ్యవస్థ ఉద్యోగులు సచివాలయానికి పరిమితం కాకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్య అధికారులను ఆదేశించారు. మంగళవారం నందికొట్కూరు మండల అభివ ృద్ధి కార్యాలయం నందు సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు మురళి క ృష?రెడ్డి అధ్యక్షతన ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య హాజరయ్యా రు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు కార్యక్రమాలను చదివి వినిపించారు. రైతన్నలకు సాగునీటి సమస్య తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కెసికెనాల్ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, మరియు ప్రజలకు అందించే ప్రభుత్వ సేవలలో గ్రామీణ స్థాయి సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని , తమకు ఫిర్యాదులు అందుతున్నాయని నేడు కూటమి ప్రభుత్వంలో సచివాలయ వ్యవస్థ అనునది సచివాలయానికి పరిమితం కాదని ప్రజా వ్యవస్థ పాలన కావాలని తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వం ఉద్దేశానికి అనుకూలంగా గ్రామాలలో ప్రజల వద్దకు క్షేత్రస్థాయిలో వెళ్లి సేవలు అందించాలని కోరారు. నిర్లక్ష్యం వహించే గ్రామస్థాయి అధికారులపై మండల స్థాయి అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని ఆయన మండల స్థాయి అధికారులకు సూచించారు. మండల సర్వసభ్య సమావేశానికి గైరాజరైన ఆయా శాఖల అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. మండల అభివ ృద్ధి మరియు కార్యక్రమాల సమీక్ష సమావేశంలో పాల్గొనని వివిధ శాఖల అధికారులకు నోటీసులు ఇవ్వాలని ఆయన అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంఈఓ సుభాన్, వివిధ శాఖల అధికారులు మరియు ఎంపీటీసీలు,సర్పంచులు పాల్గొన్నారు.



# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలి

**- ప్రజల జీవన ప్రమాణాలు అధ్వాన మోతున్నాయి..**

**- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్.తులసిరెడ్డి**



వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 18:-: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపిస్తే, సిఎం చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల్లో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల వల్ల అధికారంలోకి వచ్చిందని, అయితే ఆ హామీలు 90 శాతం అమలు కాలేదన్నారు. నిరుద్యోగ భ ృతి, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆడబిడ్డ నిధి, ఉచిత బస్సు ప్రయాణం, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 ఏళ్లకు పెన్షన్ ఇస్తామని చెప్పారు.. వీటిపై కూటమి ప్రభుత్వం ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. మరోవైపు బాదుడు కార్యక్రమం అమలు చేస్తోందని, విద్యుత్ సర్దుబాటు, రిజిస్ట్రేషన్ ఛార్జీలు, మద్యం ధర పెంచడం దుర్మార్గమన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి, బాదుడు కార్యక్రమాన్ని విరమించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# పిహెచ్సి వైద్యులకు ఘన సన్మానం

వేంపల్లె పల్లె వెలుగ ప్రతినిధి ఫిబ్రవరి 18:-: మండలంలోని తాళ్లపల్లి పిహెచ్సి వైద్యులు డాక్టర్ స్వాతిసాయి, డాక్టర్ నిజాముద్దీన్ లకు ఆయా పిహెచ్సి వైద్యులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంగళవారం పిహెచ్సిలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. నిట్ పిజి -2024 నందు ప్రతిభ చూపిన డాక్టర్ స్వాతిసాయి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో రానించారు. కర్నూలు మెడికల్ కళాశాల నందు ఎండి జనరల్ మెడిసిన్ విభాగంలో ఆమె ప్రవేశం పొందారు. అలాగే సిద్దార్థ మెడికల్ కళాశాల నందు ఎండి పథాలజీ విభాగంలో ప్రవేశం పొందారు. వీరి పట్ల పిహెచ్సి సిబ్బంది హర్షం వ్యక్తం చేసి, అభినందించారు. ఈ సన్మాన సభలో ఆయా పిహెచ్సి వైద్యులు శివప్రసాద్, మహమ్మద్ తాహా, శరణ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫిఉన్నిషా, సిహెచ్ఓ వెంకటరత్నం, సూపర్వైజర్లు వెంకటలక్షుమ్మ, అంకయ్య, సిహెచ్ఓలు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ

**- పిల్లల అభివృద్ధి, బాల్య ఆరంభ దశపై ప్రాముఖ్యత**

**- సిడిపిఓ వి.సునీత**



వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 18-: జా?నజ్యోతి కార్యక్రమంపై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వేంపల్లె ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత అన్నారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నందు మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ పిల్లల అభివ ృద్ధి, బాల్య ఆరంభ దశ ప్రాముఖ్యతను జాతీయ విద్యావిధానం తెలియజేస్తుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా వయసుకీ తగిన ఎర్లీ చెల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ (ఇసిసిఇ) ప్రీ స్కూల్ క ృత్యాలు, అలాగే మహిళా, శిశు సంక్షేమ శాఖ అందించిన ప్రీ స్కూల్ కిట్లను ఉపయోగించడం, అంగన్వాడీ విద్యా ప్రణాళికను అమలు చేయ డంలో సామర్థ్యాన్ని బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్లు స్వర?లత, నాగరత్న, ఎంఇఓ స్టాలిన్, పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ, డిఆర్పీలు ప్రతాప్ రెడ్డి, రాజు, దస్తగిరి పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**- వైద్య సేవలు అందించిన డాక్టర్ గురు అభిలాష్**

వేంపల్లె పల్లె వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 18:-: స్థానిక డాక్టర్ ఎస్ఎఫ్ బాషా హాస్పిటల్ లో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి వేంపల్లె పట్టణంలోనీ ప్రజలు, చూట్టు ఉన్న గ్రామాల ప్రజలు విచ్చేశారు. ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ గురు అభిలాష్ వైద్య సేవలు అందించారు. అలాగే దాదాపు 150 మందికి ఉచితంగా పరిక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 30 మందికి అభిలాష్ నేత్ర వైద్యశాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కీ రెఫర్ చేసినట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, డాక్టర్ షాహీన్, వైస్ ఎంపిపి బాబా షరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం

## ఆర్డీవో విశ్వనాథం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏఎస్పీ జావలి

**మహానంది ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సమిష్టి క ృషితో విజయవంతం చేద్దామని నంద్యాల ఆర్డీవో విశ్వనాథం పేర్కొన్నారు.మంగళవారం మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22 వతేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పోచ బ్రహ్మానందరెడ్డి విశ్రాంతి భవనంలో రెండోవ కో ఆర్డినేషన్ సమావేశం ఆర్డీవో అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందరరేగా ఆర్డీవో మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు.సామాన్యులకు పెద్ద పీట వేస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.ముఖ్యంగా పారిశుధ్యం,త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.మహానందిలో పందులు కనపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పందులు, గుర్రాలు, గాడిదలు ఇస్తానుసారంగా రోడ్లపై తిరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.నంద్యాల ఏఎస్పీ జావలి మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 100 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పార్కింగ్ స్థలాల్లో, వాహనాల భద్రతకు 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను సూచించారు. ఆర్ఎస్ గాజులపల్లి రైల్వేస్టేషన్ నుంచి మహానంది క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు నిఘా ఏర్పాటు చేశామన్నారు.చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ రామాంజనేయులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక వసతులు, క్యూలైన్లు,అదనపు కౌంటర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.స్వామివారి దర్శనా భాగ్యం త్వరితగతిన కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు.ఈవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయ క ృషితో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు పార్కింగ్,తాగునీటి సౌకర్యాలు కల్పించామన్నారు.మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఉత్సవాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం చర్యలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో మరియు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.క్యూలైన్ లలో దాతల సహకారంతో భక్తులకు బిస్కెట్లు, మజ్జిగ,వాటర్ బాటిల్ వితరణ చేయడం జరుగుతుందన్నారు.సమావేశం అనంతరం ఆర్డీవో అధికారులతో కలిసి మహానంది క్షేత్రంలోని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించారు.పార్కింగ్ ప్రదేశాలు,మరుగుదొడ్లు, కోనేరులు,తాగునీరు ఏర్పాట్లు, క్యూలైన్లను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రూలర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ రమాదేవి,మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌలా,వివిధ శాఖల అధికారులు,దేవస్థానం అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల (1 టూ 6) గ్రేడ్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నిక.



**నందికొట్కూరు ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** నందికొట్కూరు మండల పరిధి పంచాయతీ కార్యదర్శుల వన్ టూ సిక్స్ గ్రేడ్స్ యూనియన్ కార్యవర్గం ఎన్నికల కార్యక్రమం మంగళవారం మండల అభివ ృద్ధి కార్యాలయం నందు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం శర్మ మరియు ఈవోపీఆర్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందరరేగా సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు ఒకటి నుండి 6 గ్రేడ్ యూనియన్ కార్యవర్గం అధ్యక్షులుగా యు చంద్రశేఖర్, గౌరవ అధ్యక్షులుగా శాంతయ్య, చెన్నయ్య, గౌరవ సలహాదారులుగా పి రవీంద్రబాబు, ప్రధాన కార్యదర్శిగా ఎం నూరుల్లా, కోశాధికారిగా సి రాజశేఖర్, ఉపాధ్యక్షులు శరత్ కుమార్, అబ్దుల్ రహీం, ఉదయ్ కుమార్ రెడ్డి లతోపాటుగా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని ఎంపీడీవో తెలియజేశారు.

# జైన మతానికి చెందిన పురాతన పార్శ్వ నాధుని ఆలయాన్ని సందర్శించిన రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్






**జమ్మలమడుగులి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 18 పల్లె వెలుగు** జిల్లా పర్యటనలో భాగంగా.. మంగళవారం రాత్రి.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి లతో కలిసి జమ్మలమడుగు మండలంలోని దానవులపాడులోని జైన మతానికి చెందిన పురాతన పార్శ్వనాధుని ఆలయాన్ని సందర్శించి.. అక్కడి కట్టడాలు, పురాతన.ప్రాశస్త్యాన్ని తెలుసుకున్న రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్లిఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ తోపాటు పాల్గొన్న.. స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ శ్రీనివాసులు రెడ్డి, టూరిజం అధికారి సురేష్ కుమార్ తదితరులు






# విడదల రజనికి స్వల్ప ఊరట

### పిల్లి కోటిని ఇబ్బందులు పెట్టిన కేసు

### విడదల రజని ఆదేశాల మేరకే ఇబ్బంది పెట్టారంటూ కోటి పిటిషన్

### కులం పేరుతో దూషించారన్న కోటి




వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజనికి ఏపీ హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. రజని, ఆమె పీఏతో పాటు పోలీసులు వేధించారంటూ చిలకలూరిపేట నియోజకవర్గ ఐటీడీపీ అధ్యక్షుడు పిల్లి కోటి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టానంటూ 2019లో అప్పటి పట్టణ సీఐ సూర్యనారాయణ తనను అరెస్ట్ చేశారని... తనను కోర్టులో ప్రవేశపెట్టకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని పిటిషన్ లో పేర్కొన్నారు. విడదల రజనీ ఆదేశాల మేరకే ఇదంతా జరిగిందని తెలిపారు. కులం పేరుతో తనను వేధించారని చెప్పారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ... వారు స్పందించలేదని అన్నారు. అందుకే న్యాయం కోసం కోర్టును ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పారు. పిటిషన్ ను విచారించిన హైకోర్టు... రజనితో పాటు ఆమె పీఏపై కఠిన చర్యలు తీసుకోవద్దంటూ పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 20కి వాయిదా వేసింది.

# హైడ్రా చెరువు పునరుద్ధరణ పనులు... బతుకమ్మకుంటలో ఉప్పొంగిన గంగ



హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో గల బతుకమ్మకుంటలో హైడ్రా వర్గాలు చెరువు పునరుద్ధరణ పనులను ప్రారంభించాయి. ఇక్కడ జేసీబీలతో మోకాలి లోతు వరకు తవ్వగానే నీరు ఉబికి వచ్చింది. దీంతో హైడ్రా అధికారులతో పాటు స్థానికులు ఆశ్చర్యపోయారు. పునరుద్ధరణ పనులు జరుగుతున్నప్పుడు ఎక్కడో పైపు లైన్ పగిలి నీరు ఉబికి వచ్చిందని కొంతమంది అనుమానం వ్యక్తం చేశారు. దీంతో, ఎక్కడైనా పైపు లైన్ పగిలిందా? అనే కోణంలో జలమండలి అధికారులు పరిశీలన జరిపారు. కానీ పునరుద్ధరణ పనులు జరుగుతున్న ప్రాంతంలో ఎక్కడా, ఎలాంటి పైపు లైన్ లేదని, భూగరరే నుండి మాత్రమే నీరు ఉబికి వచ్చిందని నిర్ధారించారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. “మోకాలి లోతుకే ఉప్పొంగిన గంగ, హైడ్రా తవ్వకాల్లో బయటపడిన బతుకమ్మకుంట” అంటూ హైడ్రా ట్వీట్ చేసింది.

# రైతులకు కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటుకు కృషి చేస్తా,

## మిరప పంట రైతులను పరామర్శించిన,,,, ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి ,,,,,

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 18** నష్టపోయిన మిరప రైతులను ఆదుకుంటామని ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి రైతులకు తగు న్యాయం చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మిరప పంటను అత్యధికంగా సాగు చేశారని ఈ మిరప పంటకు తెగుళ్లు సోకి దిగుబడి తగ్గి రైతులు చాలా నష్టపోయారన్నారు. అలాగే ఎల్ఎల్సీ ద్వారా నీరు పుష్కలంగా అందించిన తెగుళ్ల బెడద నుంచి తట్టుకోలేక చాలా నష్టపోయి నష్టాల్లో ఏర్పడిందని తెలిపారు. త్వరలో రాబోయే అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం ద ృష్టికి తీసుకువెళ్లి మిరప రైతులకు గిట్టుబాటు ధర గురించి ప్రభుత్వం తెలిసేటట్లు చేస్తామన్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మిరప రైతులను ద ృష్టిలో ఉంచుకొని గోనెగండ్ల, నందవరం, ఎమ్మిగనూరు రైతులకు ఉపయోగపడట్లేదు కోల్డ్ స్టోరేజ్ లను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించి మిరప రైతులను ఆదుకుంటామని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో , టీడీపి నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి , క్లస్టర్ ఇంచార్జి ఖాసిం వలి , సోమల గూడూర్ వెంకట్రామిరెడ్డి , ఏడి ,ఎంపిఈఓ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం







## ఆర్డీవో విశ్వనాథం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్ట బందోబస్తు ఏఎస్పీ జావలి

**మహానంది ఫిబ్రవరి 18పల్లె వెలుగు–** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహానందీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సమిష్టి క ృషితో విజయవంతం చేద్దామని నంద్యాల ఆర్డీవో విశ్వనాథం పేర్కొన్నారు.మంగళవారం మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 22 వతేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై పోచ బ్రహ్మానందరెడ్డి విశ్రాంతి భవనంలో రెండోవ కో ఆర్డినేషన్ సమావేశం ఆర్డీవో అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందరరేగా ఆర్డీవో మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు.సామాన్యులకు పెద్ద పీట వేస్తూ మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు.ముఖ్యంగా పారిశుధ్యం,త్రాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. మహానందిలో పందులు కనపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పందులు, గుర్రాలు, గాడిదలు ఇస్తానుసారంగా రోడ్లపై తిరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.నంద్యాల ఏఎస్పీ జావలి మాట్లాడుతూ మహా శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా 100 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.పార్కింగ్ స్థలాల్లో, వాహనాల భద్రతకు 20 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను సూచించారు. ఆర్ఎస్ గాజులపల్లి రైల్వేస్టేషన్ నుంచి మహానంది క్షేత్రానికి వచ్చే భక్తుల కోసం ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన పోలీసు నిఘా ఏర్పాటు చేశామన్నారు.చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ రామాంజనేయులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.భక్తుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక వసతులు, క్యూలైన్లు,అదనపు కౌంటర్లు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.స్వామివారి దర్శనా భాగ్యం త్వరితగతిన కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు.ఈవో ఎన్. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయ క ృషితో భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.ఉత్సవాలకు వచ్చే భక్తులకు పార్కింగ్,తాగునీటి సౌకర్యాలు కల్పించామన్నారు.మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఉత్సవాలలో ఎప్పటికప్పుడు పారిశుధ్యం చర్యలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు.దేవస్థానం ఆధ్వర్యంలో మరియు వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.క్యూలైన్ లలో దాతల సహకారంతో భక్తులకు బిస్కెట్లు, మజ్జిగ,వాటర్ బాటిల్ వితరణ చేయడం జరుగుతుందన్నారు.సమావేశం అనంతరం ఆర్డీవో అధికారులతో కలిసి మహానంది క్షేత్రంలోని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లను పరిశీలించారు.పార్కింగ్ ప్రదేశాలు,మరుగుదొడ్లు, కోనేరులు,తాగునీరు ఏర్పాట్లు, క్యూలైన్లను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో రూలర్ సీఐ శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ రమాదేవి,మహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి,ఎంపీడీవో మహబూబ్ దౌలా,వివిధ శాఖల అధికారులు,దేవస్థానం అధికారులు, సిబ్బందిపాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com